


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 04 జనవరి 2026

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

పేజీలు - 08


## మచిలిపట్నం.. మాయాబజార్..(పార్ట్ -1)

# ఇ'లా'!ఎ'లా'?



**అనుమతి లేదు.. అనుబంధం లేదు...**

**లా కౌన్సిలింగ్ వైబ్సైట్లో మాత్రం కాలేజీ పేరు**

**21 సీట్లతోనే న్యాయ విద్య ప్రారంభం**

యూనివర్సిటీల ముసుగులో అన్నమాచార్య లా కాలేజీ!రాజంపేట కేంద్రంగా ఉన్న అన్నమాచార్య యూనివర్సిటీ చుట్టూ లా విద్యకు సంబంధించి తీవ్ర వివాదం చెలరేగింది. తమ యూనివర్సిటీ పరిధిలో లా కాలేజీ నడుస్తోందని ప్రచారం చేసుకుంటున్నారుగానీ చట్టబద్ధతను కల్పించే అనుమతులు చూపించలేకపోతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయ విద్యను నియంత్రించే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి ముందస్తు అనుమతి లేకుండానే మూడేళ్ల లా కోర్సు ప్రారంభించినట్టు ఆరోపణలు బలపడుతున్నాయి.

**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** తమ యూనివర్సిటీలో లా కాలేజి అంటూ అబద్ధాలు, మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీ అఫిలియేషన్ పేరుతో మస్కా, అనుమతి లేకుండానే కౌన్సిలింగ్, కనీస సీట్లు లేకుండానే ప్రవేశాలు, మూడో జిల్లా అదనపు జడ్జి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చేతుల మీదుగా ప్రారంభించడం, ఆ ఫోటోలను విస్తృత ప్రచారానికి వాడుకోవడం అన్నీ కలగలిపి చూస్తే... అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం తన అవినీతి బాగోతం కారణంగా కోల్పోతున్న ప్రతిష్టను నిలబెట్టుకోవడం కోసం విద్యార్థుల భవిష్యత్తుతోనే కాకుండా న్యాయ వ్యవస్థతో కూడా అత్యంత ప్రమాదకరమైన ఆట ఆడుతున్నట్టు కనిపిస్తోందని న్యాయవాదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంత ఆందోళన ఎందుకంటే న్యాయవ్యవస్థ ఎంత ప్రత్యేకమైనదో వాళ్లకు తెలిసినంతగా బయటి వాళ్లకు తెలియదు.ఆ లా కాలేజీ యూనివర్సిటీ కాలేజేనా ? రాజంపేట కేంద్రంగా ఉన్న అన్నమాచార్య యూనివర్సిటీ తమ పరిధిలో లా కాలేజీని నిర్వహిస్తున్నామని మొదటగా ప్రకటిస్తుంది. యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో అకడమిక్ రెగ్యులేషన్స్, కోర్సు నిర్మాణం, ప్రవేశ నిబంధనలు అన్నీ చూసినప్పుడు ఇది పూర్తిస్థాయి లా కాలేజీ అన్న భావన కలిగేలా ఉంది. కానీ లా విద్య విషయంలో దేశవ్యాప్తంగా నియంత్రణ చేసే బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి ముందస్తు అనుమతి తీసుకున్నట్టు ఎక్కడా స్పష్టత లేదు. అనుమతి పత్రం సంఖ్య, తేదీ, తనిఖీ వివరాలు ఏ డాక్యుమెంట్‌లోనూ కనిపించవు. లా కాలేజీ నడుస్తోందని చెప్పుకుంటూనే, ఆ కాలేజీకి చట్టబద్ధత ఇచ్చే అనుమతి లేకపోవడం మొదటి పెద్ద అనుమానంగా మారింది.కృష్ణా యూనివర్సిటీ అఫిలియేషనా ? లా కాలేజీ చట్టబద్ధతపై ప్రశ్న వస్తే, యూనివర్సిటీ వర్గాలు వెంటనే మరో సమాధానం చెబుతున్నాయి.

..మిగతా 2పేజీలో

## రాజంపేట అభివృద్ధికి

# సహకరించండి

**జిల్లా ఉన్నతాధికారులను కలిసిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్**



కడప బ్యూరో, మేజర్‌న్యూస్; నూతనంగా కడప జిల్లాలో కలిసిన రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు శుక్రవారం జిల్లా ఉన్నతాధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజంపేట అభివృద్ధిపై చర్చించారు. కడప జిల్లా కలెక్టర్,కడప జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీ లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కడప జిల్లాలో ఉన్న రాజంపేట నియోజకవర్గం అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత విడిపోయిందని, అయితే తిరిగి తన సొంత జిల్లాలో కలవడం చాలా ఆనందంగా ఉందని, ఉమ్మడి కడప జిల్లా ఉన్నప్పుడు కడప తర్వాత రాజంపేట అత్యంత ప్రాధాన్యత ఉండేదని, ప్రస్తుతం ప్రాధాన్యత ను రాజంపేటకు అందించాలని, అభివృద్ధికి సహకరించాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో కచ్చితంగా

..మిగతా 2పేజీలో

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు అభివృద్ధిని

# అడ్డుకోవడం తగదు

**ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి**




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకోవడం తగదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి స్పష్టం చేశారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలు 2 సార్లు ఎమ్మెల్యే గా గెలిపించిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రొద్దుటూరులో ఆయన 10 సంవత్సరాల పాటు ఎమ్మెల్యే గా వున్నా ఒక్క అభివృద్ధి పని కూడా చేయకపోగా, ప్రస్తుతం

..మిగతా 2పేజీలో

## వినోదానికి...

# "జలవిహార్ గ్రాండ్"

**ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి**




చెన్నూరు మేజర్ న్యూస్: మునుపెన్నడు లేని విధంగా పిల్లలు,యువత,పెద్దలకు వినోదంతో పాటు కుటుంబ సమేతంగా ఆహ్లాదకరమైన అనుభూతిని అందించే దిశగా చెన్నూరు మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన "జలవిహార్ గ్రాండ్ "వాటర్ పార్క్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు.శనివారం అలాంఖన్‌పల్లి సమీపంలోని పాత టోల్ ప్లాజా వద్ద చెన్నూరు మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి అత్యాధునిక హంగులతో నిర్మించిన జలవిహార్ గ్రాండ్ వాటర్ పార్క్‌ను ఎమ్మెల్యే నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైతన్య రెడ్డి మాట్లాడుతూ నిత్యం బిజీ జీవితంలో మానసిక ఒత్తిడితో గడిపే ప్రజలకు వారంలో ఒక్కరోజైనా కుటుంబంతో కలిసి ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపడం ఎంతో అవసరమన్నారు.కడప పరిసర ప్రాంతాల ప్రజలతో పాటు అందరికీ అందుబాటులో ఉండేలా అన్ని సౌకర్యాలతో జలవిహార్ గ్రాండ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జాతీయ రహదారి పక్కనే

..మిగతా 2పేజీలో

## రెవిన్యూ శాఖలో మార్పులు సత్వర

# భూ సమస్యల పరిష్కారం

**ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి**



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ శాఖలో మార్పులు తీసుకువచ్చి సత్వర భూ సమస్యల పరిష్కారానికి నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు.శనివారం కొర్రపాడు గ్రామ సచివాలయం ఆవరణంలో రైతులకు కొత్తగా మంజూరైన పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి రాష్ట్ర టిడిపి కార్యదర్శి నంద్యాల కొండారెడ్డికి కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం రాజధాని అమరావతి సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అధికారులతో సమక్షించి రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘకాలంగా ఉన్న రైతుల భూ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన నిర్ణయం తీసుకుంటున్నట్లు పత్రికల్లో వచ్చిన

..మిగతా 2పేజీలో

# రెవిన్యూ శాఖలో మార్పులు సత్వర భూ సమస్యల పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం మేరకు తెలుస్తుందన్నారు గతంలో రైతుల భూ సమస్యలు ఆన్ లైన్లో చేర్పులు మార్పులు చేయాలంటే వాటి పరిష్కారానికి కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కు పంపాల్సి వస్తుందని ముఖ్యమంత్రి నిర్ణయంతో భూ సమస్యల పరిష్కారానికి తాహసిల్దార్ ఆర్డిఓ స్థాయిలోనే పరిష్కారం మార్గం లభిస్తుంది అన్నారు కొన్ని ప్రధానమైన సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు కొద్ది నెలలోనే రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టి రైతులందరికీ ప్రభుత్వ రాజముద్రతోకూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తామన్నారు రైతుల సొంత భూముల పట్టాదారు పాస్ పుస్తకాలపై గత ప్రభుత్వం జగన్ ఫోటో ముద్రరించడంజరిగిందని విపరీతమైన అధికారకాంక్షతో ఇలా చేయడం జరిగింది అన్నారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రాజముద్రతో పటిష్టమైన క్యూఆర్ కోడ్ తో పటాదారు పాస్ పుస్తకాలను రైతులుకు అందిస్తున్నామన్నారు గత ప్రభుత్వంలో ఎక్కడ గాని రోడ్లు అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు గతంలో తాను మండలం అంతా మట్టి రోడ్ల స్థానంలో తారు రోడ్లువేశామన్నారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజుపాళెం మండలానికి రూ.13.30 కోట్లతో సిమెంట్ రోడ్లు ఇతర రోడ్లు అభివృద్ధి పరిచామన్నారు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందన్నారు ప్రొద్దుటూరు పట్టణం చుట్టూ వెడల్పుగా రోడ్డు మార్గాలు ఏర్పాటు చేసి అభివృద్ధిలో ముందుకు వెళ్తామన్నారు మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ గతంలో భూములు నమోదులో తప్పులు జరిగాయని రైతుల ఆస్తుల పై ఒక వ్యక్తి నాయకుడి ఫోటో ఉండటం సరైంది కాదన్నారు కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామన్నారు భూముల వివరాలు నమోదు చేసేటప్పుడు పారదర్శికంగా ఉండాలని తాహసిల్దార్ కు తెలిపారు తాహసిల్దార్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కొర్రపాడు రెవెన్యూ పొలం భూములు ఉన్న రైతులకు 1524 పట్టాదారు పాసు పుస్తకాలనుఅందిస్తున్నామన్నారు ఎంపీడీవో రామనాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబ అవసరాలను గుర్తించి ప్రజలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు వేంపల్లి- చాగలమర్రి రోడ్డు విస్తరణలోభూములు కోల్పోయిన రైతులకు ఇక్కడ భూముల విలువ ఆధారంగా నష్ట పరిహారం అందించాలని రామచంద్ర రెడ్డి ఎమ్మెల్యేను కోరారు హిందూ స్మశాన వాటికకు పహరి గోడ నిర్మించాలని సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి ఎమ్మెల్యేకు తెలిపారు ఈ సమావేశంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి పి ఆర్ డి ఈ లక్ష్మీనారాయణ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్ డీఈ మోహన్ ఏవో శివరామకృష్ణారెడ్డి హౌసింగ్ ఏఈ శేఖర్ డిప్యూటీ ఎంపీడీవోప్రతాప్ఆర్ఐహుస్సేన్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షులు కృష్ణారెడ్డి దివాకర్ రెడ్డి ఈదుల జగన్ మోహన్ రెడ్డి హరిచంద్ర రెడ్డి సూర్య నరసింహారెడ్డి ప్రతాపరెడ్డి సత్యనారాయణ రెడ్డి శ్రీనివాసుల రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ పంచాయతి కార్యదర్శి రామాంజనమ్మ పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# ఇ'లా'! ఎ'లా'? అనుమతి లేదు

(మొదటి పేజీ తరువాయి)

తమ కాలేజీ కృష్ణ యూనివర్సిటీకి అనుబంధమై ఉందని ప్రచారం చేస్తున్నారు. మచిలీపట్నం కేంద్రంగా ఉన్న కృష్ణ యూనివర్సిటీ పేరు వినిపించగానే విషయం సర్దుకుపోతుందన్న లెక్కతో ఈ వాదన తెచ్చినట్టు కనిపిస్తోంది. కానీ ఈ అఫిలియేషన్‌కు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు, అనుబంధ కాలేజీగా గుర్తించిన పత్రాలు బయట ఎక్కడా కనిపించటం లేదు. కేవలం మాటలతోనే అఫిలియేషన్ ఉందని చెప్పడం రెండో స్థాయి మోసానికి దారి తీస్తోంది. అంతేగాకుండా ఒక యూనివర్సిటీకి మరో యూనివర్సిటీ అఫిలియేషన్ ఇవ్వ లేదని, ఏ జిల్లా వాళ్లకు ఆ జిల్లాలో ఉన్న యూనివర్సిటీ మాత్రమే అఫిలియేషన్ ఇవ్వాలని, పక్క జిల్లాల నుంచి అఫిలియేషన్ తెచ్చుకునేందుకు వీల్లేదని కూడా కొందరు న్యాయ నిపుణులు చెబుతున్నారు. దీన్నిబట్టి చూస్తే ఎక్కడో ఉన్న మచిలీపట్నం పేరు చెప్పి తాళ్లపాక చెరువులో మాయాబజార్ నడిపిస్తున్నారనే అనుమానాలు రేకెత్తుతున్నాయి.




### లా కౌన్సిలింగ్‌లో కాలేజీ పేరు ఎలా వచ్చింది?

ఇవన్నీ అడిగితే "అయితే లా కౌన్సిలింగ్‌లో మా కాలేజీ పేరు ఎలా వచ్చింది?" అని ఎదురుప్రశ్న వేస్తున్నారు. నిజంగానే లా కౌన్సిలింగ్‌లో అన్నమాచార్య యూనివర్సిటీ పేరుతో లా కోర్సు కనిపిస్తోంది. కానీ కౌన్సిలింగ్‌లో పేరు రావడం అనేది అనుమతికి ప్రత్యామ్నాయం కాదు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి, చట్టబద్ధమైన అనుబంధం, నిబంధనలకు అనుగుణమైన సీట్లు ఉన్నప్పుడే ఏ కాలేజీ అయినా కౌన్సిలింగ్ జాబితాలోకి రావాలి. ఇవేవీ స్పష్టంగా లేని పరిస్థితిలో కౌన్సిలింగ్‌లో పేరు రావడం కొత్త అనుమానాలకు తావిస్తోంది.

### మచిలీపట్నం పేరుతో మస్కా కొడుతున్నారా?

లా కౌన్సిలింగ్ డేటాను పరిశీలిస్తే మరో నిజం బయటపడుతోంది. అక్కడ కృష్ణా యూనివర్సిటీ అనుబంధ కాలేజీగా కాకుండా, అన్నమాచార్య యూనివర్సిటీని స్వతంత్ర ప్రైవేట్ యూనివర్సిటీగానే చూపించారు. మచిలీపట్నం పేరు చెప్పి అఫిలియేషన్ ఉందని ప్రచారం చేస్తూ, అధికారిక రికార్డుల్లో మాత్రం రాజంపేట కేంద్రంగా ఉన్న ప్రైవేట్ యూనివర్సిటీగా నమోదు కావడం స్పష్టమైన ద్వంద్వ వైఖరి.కనీస సీట్లు కూడా లేకుండా కాలేజీ ఎలా నడుపుతారు? కౌన్సిలింగ్ వివరాల్లో చూపిన సీట్ల సంఖ్య మరింత సంచలనంగా మారింది. మూడేళ్ల లా కోర్సుకు కేవలం ఇరవై ఒక్క సీట్లు మాత్రమే చూపించారు. లా విద్యకు సంబంధించి బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన కనీస ప్రమాణాల ప్రకారం కనీసం 60 సీట్లు ఉండాలి. ఇంత తక్కువ సీట్లతో కోర్సు నడపడం అసాధ్యం. అధ్యాపకుల సంఖ్య, విద్యార్థుల నిష్పత్తి, ప్రాక్టికల్ శిక్షణ అన్నీ ఈ సంఖ్యతో సరిపోవు. అందువల్ల ఈ సీట్లతో లా కోర్సు నడపడం చట్ట విరుద్ధమే అవుతుంది.కాలేజీ స్థాపన, ప్రవేశాలు ఒకే ఏడాదిలోనా?కౌన్సిలింగ్ డేటాలో మరో కీలక అంశం కనిపిస్తోంది. అన్నమాచార్య యూనివర్సిటీ లా కాలేజీ స్థాపన సంవత్సరం 2025గానే చూపించారు. కొత్తగా ఏర్పడిన లా కాలేజీకి ముందుగా తనిఖీలు, తాత్కాలిక అనుమతులు, పర్యవేక్షణ జరగాలి. ఇవన్నీ పూర్తయిన తరువాతే విద్యార్థుల ప్రవేశాలు రావాలి. కానీ ఇక్కడ స్థాపన జరిగిన ఏడాదిలోనే లా కోర్సు ప్రవేశాలు తీసుకోవడం నియంత్రణ వ్యవస్థను పూర్తిగా పక్కన పెట్టినట్టు కనిపిస్తోంది. మరో విషయం ఏమిటంటే 2025 నుంచి మూడు సంవత్సరాలపాటు మూడేళ్ల లా కోర్సులకు అనుమతులు ఇవ్వకూడదని సార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్ణయించినట్లు కొందరు న్యాయవాదుల చెబుతున్నారు. ఆ ప్రకారం చూస్తే వీళ్ల లా కాలేజీ 2025లో ఎలా ప్రారంభం అయింది? అనే అనుమానం కూడా కలుగుతోంది.

### యూనివర్సిటీ సొంత చట్టాలు చెల్లుతాయా?

అన్నమాచార్య యూనివర్సిటీ విడుదల చేసిన అకడమిక్ రెగ్యులేషన్స్‌ను చూస్తే లా విద్యకు సంబంధించిన కోర్సు నిర్మాణం, క్రెడిట్లు, సెమినార్లు అన్నీ యూనివర్సిటీ తానే నిర్ణయించినట్టు ఉంది. అయితే న్యాయ విద్య విషయంలో ఈ అధికారం పూర్తిగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకే ఉంటుంది. అయినా సరే మోడల్ కరికులమ్ అన్న పేరు పెట్టి తమకు నచ్చిన విధంగా నిబంధనలు రూపొందించడం నియంత్రణ సంస్థ స్థానాన్ని ఆక్రమించడమే అవుతుంది. ఇది ఒక్క యూనివర్సిటీ సమస్య మాత్రమే కాదు. లా విద్యా వ్యవస్థ మొత్తం మీద ప్రభావం చూపించే అంశం. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఉన్నత విద్యాధికారులు స్పందించకపోతే ఇలాంటి మాయాబజార్లు మరిన్ని తెరుచుకునే ప్రమాదం ఉందని న్యాయవర్గాలు హెచ్చరిస్తున్నాయి.

# రాజంపేట అభివృద్ధికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)




వ్యవహరించాలని అధికారులను కోరామని, రాజంపేట నియోజవర్గంలో ఉన్న సమస్యలపై అధికారులకు విన్నవించామని, కడప జిల్లాలో నూతనంగా కలిసిన రాజంపేట అభివృద్ధికి అధికారులు సహకరిస్తామని చెప్పడం చాలా ఆనందంగా ఉందని, ప్రభుత్వ ఆకాంక్షల మేరకు అందరం కలిసి రాజంపేట అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే రాచమల్లు అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ ఎమ్మెల్యేగా తాను చేసే అభివృద్ధి కి సహకరించకుండా అడ్డుకోవడం సమంజసమా అని ప్రశ్నించారు. గతంలో తాను మార్కెట్ నిర్మాణం చేపడితే కూరగాయల మార్కెట్ ను అక్కడి నుంచి తరలించరాదని అడ్డుకొని, అతని ప్రభుత్వ హయాంలో అతని మామూళ్ళ కోసం అనాలోచితంగా 55 కోట్ల రూపాయలకు టెండర్లు పిలిచి అతని మామూళు దక్కించుకొని, విద్యాసంస్థకు చెందిన స్థలానికి మార్కెట్ ను మార్చారని, మార్కెట్ పనులు చేసిన కాంట్రాక్టర్ బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. అదే విధంగా ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే అయ్యాక తాను కొర్రపాడు రోడ్డు విస్తరణ చేపట్టినా, యర్రగుంట్ల రోడ్డు విస్తరణ చేపట్టినా అడ్డుకోవటమే పరిపాటిగా మార్చుకున్నారని దుయ్యబట్టారు.

ప్రస్తుతం మండలంలోని చౌడూరు గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని పారిశ్రామికీకరణ కోసం కేటాయించి ఆ స్థలంలో ముళ్ళపొదలు, చెత్తా చెదారం తొలగించాలని చూస్తే అడ్డుకోవడం దారుణమన్నారు. ఆయన ఎన్ని కుయుక్తులు పన్నినా ఆ స్థలంలో అభివృద్ధి పనులు జరగక తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, జిలానీ బాష, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్శి జబీవుల్లా, టిడిపి నాయకులు నూరీ తదితరులు పాల్గొన్నారు.

# పుష్పగిరిలో పౌర్ణమి వేళ పంచనది గంగా హారతి



వల్లూరు మేజర్ న్యూస్‌రెండవ దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వల్లూరు మండల పరిధిలోని పుష్పగిరిలో శనివారం పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో పంచ నది గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని బ్రాహ్మణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పంచ నదుల సంగమ తీరంలో జరిగిన ఈ గంగా హారతికి సమరసత సేవ ఫౌండేషన్ అర్చకులు, ప్రధాన అర్చకుడు పవన్ నాగేంద్రాలు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో బ్రాహ్మణి ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ, పుష్పగిరి గిరి ప్రదక్షణ కమిటీ అధ్యక్షులు ఆవుల బసిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు, పంచ నది తీరంలో వెలిగించిన దీపాల కాంతులతో పరిసర ప్రాంతం దివ్యంగా దర్శనమిచ్చింది,

# వినోదానికి జలవిహార్ గ్రాండ్' వాటర్ పార్క్

(మొదటి పేజీ తరువాయి)

ఉండటం కడప నగర ప్రజలకు సులభంగా చేరుకునేలా ఉండటంతో ఈ వాటర్ పార్క్ కుటుంబ వినోదానికి అనువైన కేంద్రంగా నిలుస్తుందన్నారు.ఇందులో పలు రకాల స్విమ్మింగ్ పూల్స్,రైన్ డాన్స్,వాటర్ ఫౌంటెన్స్‌తో పాటు చిన్న పిల్లలకు ప్రత్యేక వినోద పరికరాలు ఏర్పాటు చేయడం ద్వారా అన్ని వయస్సుల వారికి ఆకర్షణగా మారిందన్నారు. నియోజకవర్గంలో ఇలాంటి వాటర్ పార్క్‌ను ఏర్పాటు చేసిన రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వేసవికాలంలో ఈ వాటర్ పార్క్ ప్రజలకు చక్కటి వినోదాన్ని అందిస్తుందన్నారు.ఈ వాటర్ పార్క్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెన్నూరు ప్రాంతానికి పర్యాటక ప్రాధాన్యత పెరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఆధునిక సౌకర్యాలతో పిల్లలు,యువత,కుటుంబ సభ్యులు అందరూ ఆనందంగా గడిపేలా పార్క్‌ను రూపొందించామని తెలిపారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, స్వచ్ఛతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు వెల్లడించారు.అలాగే శాకాహార,మాంసాహార ప్రియులకు పలు రకాల ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అన్ని హంగులతో ఏర్పాటు చేసిన ఈ వాటర్ పార్క్‌ను ప్రజలందరూ సందర్శించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించాలని నిర్వాహకులు కోరారు.వాటర్ పార్క్ విజయవంతంగా సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అలాగే మధ్యతరగతి కుటుంబాలు కూడా సులభంగా వచ్చే విధంగా అందుబాటులో ధరలు ఉంచాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు తహసీల్దార్ సరస్వతి,ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు,ఏఈలు రామలింగారెడ్డి,మినీల్, ఉమామహేశ్వర్ రెడ్డి,ప్రజాప్రతినిధులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి,ఐ.శివారెడ్డి, రామకోటిరెడ్డి,దేవేంద్రనాథ్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,బుజ్జన్న,షబ్బీర్ హుస్సేన్,వాటర్ పార్క్ నిర్వాహకులు,భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# రాష్ట్ర గవర్నర్‌తో భేటీ అయిన వై.వి.యు... వీ.సి. ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

### కాన్వకేషన్ నిర్వహణకు అనుమతి కోరిన ఉపకులపతి.వై.వి.యు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ను యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ శుక్రవారం సాయంత్రం విజయవాడ లోని లోక్ భవన్ లో కలిశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించాక వై.వి.యు. కులపతి, రాష్ట్ర గవర్నర్ అయిన అబ్దుల్ నజీర్‌ను కలిసి మొక్కను అందజేసి శాలువాతో గౌరవప్రదంగా సత్కరించారు. వేమన విశ్వవిద్యాలయం 11, 12,13, 14వ కాన్వకేషన్ నిర్వహణ కోసం అనుమతి ఇవ్వాలని, అలానే కులపతి హోదాలో హాజరుకావాలని ఆహ్వానించారు. అందుకు గవర్నర్ గారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కడప జిల్లాలోని యోగివేమన విశ్వ విద్యాలయ ప్రగతి గురించి ఉపకులపతి గవర్నర్‌కు వివరించారు.

# దీని ఇస్తిమా ఏర్పాట్లపై కలెక్టర్‌తో శ్రీనివాసరెడ్డి భేటీ



కడప రూరల్, మేజర్‌న్యూస్: నగర శివారు లోని కొప్పర్తిలో ఈనెల 23, 24, 25 తేదీల్లో నిర్వహించనున్న భారీ దీని ఇస్తిమా సభల ఏర్పాట్లపై రాష్ట్ర టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, అహమద్ షరీఫ్, ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, శనివారం కలెక్టరేట్లో కలెక్టర్ ను కలిసి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షల మంది హాజరయ్యే ఈ సభకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మౌలిక వసతులు, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీటి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను కోరారు.

# సావిత్రిబాయి పూలే జీవితం ఆదర్శనీయం

### మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని వేంపల్లె మాజీ ఇంఛార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్టీయూఏపీ రాష్ట్ర అకాడమిక్ ఫోరం రూపొందించిన స్టడీ మెటీరియల్ ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఇంఛార్జి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు విధ్యార్థినిలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోతరగతి విద్యార్థులు ఎలాంటి భయాందోళన లేని వాతావరణంలో పరిక్షలు రాసేందుకు స్టడీ మెటీరియల్ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా ఎస్టీయూఏపీ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ కుల వివక్షపై 150 ఏళ్ల క్రితమే అవిశ్రాంత పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శణీయమని, ప్రతి ఉపాధ్యాయుడు స్ఫూర్తిని పొందాలన్నారు. ఎస్టీయూఏపీ రాష్ట్ర అకాడమిక్ ఫోరం రూపొందించిన స్టడీ మెటీరియల్ ని రాష్ట్ర వ్యాప్తంగా విధ్యార్థులకు, ఉపాధ్యాయులకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగాంజనేయులు, ఎస్టీయూఏపీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, ధర్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి, వెంకట్, ఫకృద్దీన్, జనార్దన్ రెడ్డి, మహబూబ్ బాషా, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# రాగి సాగులో మెళకువలు, తెగుళ్ల నివారణపై అవగాహన

### పంట పెరుగుదల, మెరుగు పరిచేందుకు చర్యలు
### కడప ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎన్.కృష్ణప్రియ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాగి పంట సాగులో మెళకువలు, తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని ముతుకూరు గ్రామంలో రాగి చిరుసంచులు ప్రయోగ క్షేత్రాన్ని కడప ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా.ఎన్. కృష్ణప్రియ సందర్శించారు. అనంతరం రాగి రకాల్లోని పిపిఆర్-1216, పిపిఆర్-1096 వాటిపై బయోమెట్రిక్ పారామితులను నమోదు చేశారు. అలాగే రాగి పంటలో అగ్గి తెగుళ్లనీ, ఆకు ముడత పురుగు ప్రభావాన్ని గుర్తించి, దీని నివారణకు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా పంట పెరుగుదలకు, మెరుగు పరిచేందుకు శాఖీయదశలో 19:19:19 నీటిలో కరిగే ఎరువును బూస్టర్ డోస్ గా పిచికారి చేయాలని, చిరుపొట్ట దశలో 13:0:45 పిచికారి చేయాలని రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శివ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అందుల పాలిట ఆత్మబంధువు లూయిస్ బ్రెయిలీ

### బ్లైండ్ స్కూల్లో అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవి



కడప రూరల్ మేజర్ న్యూస్: ప్రపంచ అందులకు జ్ఞాన కవాటాలను తెరచి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఫ్రెంచ్ విద్యావేత్త బ్రెయిలీ లిపి సృష్టికర్త, లూయిస్ బ్రెయిలీ, అందుల పాలిట ఆత్మబంధువుని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారు మాధవి కొనియాడారు. బ్రెయిలీ జయంతి పురస్కరించుకొని శుక్రవారం బ్లైండ్ స్కూల్లో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికే రీ సర్వే-తహసిల్దార్ శోభన్ బాబు



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** రైతులకు భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే రాజముద్ర , క్యూఆర్ కోడ్ తో కూడిన పాసుపుస్తకాలు రైతులకు అందజేసినట్లు తహసిల్దార్ శోభన్ బాబు అన్నారు. శనివారం రెండవ రోజు మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలోని సచివాలయంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించి రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిసర్వేల తలెత్తే లోపాలను సకాలంలో సరిదిద్దుకుంటే భవిష్యత్తులో భూ వివాదాలకు తావు ఉండదన్నారు. రికార్డుల్లోనీ లోపాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు రీ సర్వే ప్రక్రియ వరంలా మారిందని ఆయన పేర్కొన్నారు. భూ హక్కులపై స్పష్టత రావడంతో రైతులకు ఆర్థిక భద్రత కలుగుతుందని అన్నారు. రైతులు తమ పాసు పుస్తకాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శరత్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు నవీన్ కుమార్, ఆర్ ఐ ప్రమీల,సచివాలయ సిబ్బంది లతోపాటు రైతులు పాల్గొన్నారు.

# అన్నలూరు ఆర్ఎస్‌కేలో రబీ పంటలపై రైతులకు శిక్షణ



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండల పరిధిలోని అన్నలూరు ఆర్ఎస్‌కే కేంద్రంలో శనివారం రబీ పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు పూర్వాభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ. బాలగంగాధర్ రెడ్డి, డీఆర్‌సీ వ్యవసాయ అధికారి కె. స్వాతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ భూసార పరీక్షల ప్రాముఖ్యత, సమగ్ర వ్యవసాయం, విత్తన నాణ్యత, విత్తన పరీక్షలు, పురుగులుతెగుళ్ల నియంత్రణపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి మట్టి, పర్యావరణాన్ని కాలుష్యం నుంచి రక్షించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రకృతి వ్యవసాయం పై కూడా రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రబీ పంటల సాగులో తీసుకోవాల్సిన మెళకువలు, పురుగుతెగుళ్ల యాజమాన్య పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు. రబీ ఈ పంటలను తప్పకుండా చేపట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ విస్తరణ అధికారులు నరసమ్మ, శశికళలతో పాటు రైతులు పాల్గొన్నారు.

# చౌడూరు పొలాల్లో రైతులకు అండగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు

### రైతులకు ప్రత్యామ్నాయ భూమి, పరిహారం చెల్లించిన తర్వాతే పనులు చేయాలి
### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలం చౌడూరు గ్రామపరిధిలోని సాగు భూమిని ఎటువంటి నోటీసులు, చట్టపరమైన చర్యలు లేకుండా ఏపిఐఐసి పేరుతో నిర్దాక్షంగా పంట పొలాలను ఖాళీ చేయాలనటం సరికాదని మాజీ ఎమ్మెల్యే, వైసీపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం చౌడూరు గ్రామంలో జరుగుచున్న ఏపిఐఐసి పనుల వద్దకు ఆయన రైతులతో కలిసి చేరుకున్నారు. అనంతరం మాట్లాడుతూ చౌడూరు లో దాదాపు 50 సంవత్సరాల క్రితం పెన్నా భూమిని రైతులు వారి కష్టం, వ్యయంతో సాగు భూమిగా మార్చుకొని శిస్తు చెల్లించడంతో పాటు, విద్యుత్ బిల్లులు చెల్లించడం, ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని కానీ నేడు అభివృద్ధి పేరుతో దారికోసం అనే నెపంతో రైతులను భయ భ్రాంతులకు గురిచేస్తూ జేసిబి మరియు డోజర్ లను తీసుకుని రావటం సరికాదన్నారు. రైతులకు పరిహారం, ప్రత్యామ్నాయ భూమి చూపి పనులు చేయాలని, లేని పక్షంలో చట్టపరంగా భూమి పొందాలని వివరించారు. లేని పక్షంలో శాంతియుత నిరసనలు తప్పవన్నారు.


## CHANGE OF NAME

YERUKULA VENKATASIVA REDDY (Old Name), S/o YERUKULA SIDDA REDDY, residing at D.No. 3-146-14-5, Chowdeswari Nagar, N.G. Palle, Madanapalle, Annamayya District, Andhra Pradesh 517325, have changed my name to DAYALA SIVA REDDY (New Name), S/o DAYALA SIDDA REDDY. Hence forth, I shall be known as DAYALA SIVA REDDY for all purposes.Further, corrections in family members names are as follows:Wife s Name: Sujathamma Yerukula (Wrong) Dayala Sujatha (Correct).

## పీలేరు పంచాయతీ అధికారులకు పట్టని పారిశుధ్యం



**పీలేరు మేజర్‌న్యూస్:** పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ లో గత వారం రోజుల నుంచి డ్రైనేజ్ నీరు ఉప్పొంగిపొర్లుతున్న ఏమాత్రం పట్టించుకోని పంచాయతీ అధికారులు రాజీవ్ నగర్ కాలనీలోని పుట్ట వీధి, కమిటీ హాల్ వెనక భాగంలో డ్రైనేజీ నీరు పొంగి వీధిలోని ఇండ్ల ముందర నుంచి నీరు పోవడంతో దుర్వాసన భరించలేకుండామని, ఈగలు దోమలు అధిక సంఖ్యలో రావడం వల్ల చలికాలం కావడం వల్ల రోగాలు అధిక సంఖ్యలో వస్తున్నాయని గతంలోనూ ఇలాంటి సమస్యలు ఇక్కడ అధికంగా ఉన్నాయని దీనిపైన అధికారులు స్పందించి ఈ యొక్క పారిశుద్ధ్య పనులు పూర్తి చేసి ఈ వీధిలో ఈ డ్రైనేజీ నీరు రాకుండా అరికట్టాలని కోరుచున్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం

### టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం టక్కోలి గ్రామపంచాయతీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా టక్కోలి గ్రామపంచాయతీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పారిశుధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి ఈ శానిటేషన్ డ్రైవ్ కొనసాగించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మీ దేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, చిన్నపరెడ్డితో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు సమిష్టిగా పాల్గొని గ్రామ వీధులు, డ్రైన్లు, ప్రజా ప్రదేశాలను శుభ్రం చేశారు. చెత్త తొలగింపు, పారిశుధ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులను పరిశుభ్రత వైపు ప్రోత్సహించారు. ఈ సందర్భంగా నాగముని రెడ్డి మాట్లాడుతూ, స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, ప్రతిరోజూ పాటించాల్సిన బాధ్యత అని తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మించవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌తో టక్కోలి గ్రామపంచాయతీ ఆదర్శ గ్రామంగా నిలవాలనే దిశగా ముందడుగు పడిందని హర్షం వ్యక్తం చేశారు.

## రోళ్లమడుగు లో నూతన బోరు ప్రారంభం



**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్;** రాజంపేట మండలం రోళ్ళమడుగు ఎస్సీ కాలని యందు నూతన బోరు,మోటారు,పైపు లైన్ ను ప్రారంభం చేసిన రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బుర్రునాగేశ్వరావు,రోళ్ళమడుగు సర్పంచ్ వెంకట రామ నాయుడు,మాజీ సర్పంచ్ రఘురామరాజు,సుబ్బరాజు,అమర,బుర్రు సురేంద్ర, రాజా,రవి,సుధాకర్ రాజు,రమేష్ నాయుడు,రామప్ప నాయుడు,పట్టణ కన్వీనర్ కృష్ణ యాదవ్,కృష్ణ లాడ్జి శ్రీను యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టరుని సన్మానించిన బిజెపి నాయకులు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి జిల్లా కలెక్టరేట్ నందు జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ నేపథ్యంలో బిజెపి నాయకులు భువనేశ్వరి సత్య, బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, భోజనపు వెంకటనారాయణ ,పి.రెడ్డెప్ప, జింకా ఆనంద్, గోకుల్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి జిల్లా కేంద్రంగా పాలన ప్రారంభం కావడంతో పట్టణం కళకళలాడుతోందన్నారు. ఆదర్శ రాజేంద్రన్ అత్యంత సమర్థవంతమైన అధికారి అని,ప్రజాసమస్యల పరిష్కారానికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారని కొనియాడారు. నూతన జిల్లా అభివృద్ధికి బాటలు వేయాలని,ఇందుకు తమవంతు సహకార అందిస్తామని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం 2026లో అన్నమయ్య మదనపల్లి జిల్లా అభివృద్ధిలో సరికొత్త పుంతలు తొక్కాలని వారు ఆకాంక్షించారు.

## అన్ని రంగాలలో మహిళల ది కీలక పాత్ర



**రాజంపేట మేజర్‌న్యూస్:** అన్ని రంగాలలో మహిళలకి కీలకపాత లో అనిరాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా నేత మొలక ఓబులేసు అన్నారు. శనివారంరాజంపేట మండలం కొత్త బోయిన పల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బోయినపల్లి పాఠశాల నందు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా విద్యావేత్తగా సావిత్రిబాయి ఫూలే తన పేరును చరిత్రలో లిఖించుకున్నారన్నారు. బాలికలకు నిమ్న కులాల పిల్లలకు విద్యను నిషేధించే సామాజిక నిబంధనలు ఉన్న సమయంలో, ఆమె పూణేలో బాలికల కోసం ఒక పాఠశాలను ప్రారంభించిందనీ. తన భర్త జ్యోతిరావు ఫూలేతో కలిసి, ఆమె ఈ అణచివేత సంప్రదాయాలను ధైర్యంగా సవాలు చేసిందన్నారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి , సరస్వతి, పార్వతమ్మ,లలితాదేవిలను ఎస్టీయూ జిల్లా నాయకులు మొలక ఓబులేసు,జనార్ధన్,ఏ.ఏం.అనిల్, విజయ భాస్కర్, ఎస్.వి.రామరాజు,బి.శేషగిరి, శివ ప్రసాద్ గౌడ్, ఈశ్వరయ్య గారు ఘనంగా సన్మానించారు.

## క్షేత్రస్థాయి నుండి వైఎస్సార్సీపీని బలోపేతం చేద్దాం

### జగన్మోహన్ రెడ్డి మరోసారి సీఎంని చేసుకుందాం- ఎమ్మెల్యేలు ద్వారకనాథ్ రెడ్డి,ఆకేపాటి అమరనాథ్ రెడ్డి,నిస్సార్ అహ్మద్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయి నుండి వైఎస్సార్సీపీని బలోపేతం చేసి,2029లో వైసిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడంతథ్యమని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. మదనపల్లె పట్టణం ప్యారానగర్ పారడైజ్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి మదనపల్లె,తంబళ్లపల్లె నియోజకవర్గాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి,వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ,రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్,వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వజ్ర భాస్కర్ రెడ్డి,అబ్జర్వర్ అనూష రెడ్డి,మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా కిరణ్ రెడ్డి,వైస్ చైర్మన్లు జింక వెంకటాచలపతి నూర్ ఆజం,సీనియర్ నాయకులు షమీమ్ అస్లాం,వైకాపా రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ కుమార్,వైకాపా మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,వి.ఎస్.రెడ్డి,లియాఖత్ అలీ,షేక్ ఇర్ఫాన్,మండల పార్టీ అధ్యక్షుడు దండు కరుణాకర్ రెడ్డి,మయూరి రఘునాథ్ రెడ్డి,బీరంగి రేవతి,రామసముద్రం మండల అధ్యక్షుడు కేశవరెడ్డి,నిమ్మనపల్లె మండల అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి,యువజన విభాగం నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతం చేయడానికి సైన్యం లాంటి చూరుకైన కార్యకర్తలతో కమిటీలు ఏర్పాటు చేయడానికి కార్యచరణ రూపొందించారని వివరించారు. పునాదులు గట్టిగా ఉన్నప్పుడే పార్టీ బలంగా వుంటుంది. గ్రామస్దాయిలో పార్టీ బలంగా వుండడానికి కష్టపడిన కార్యకర్తలను గురించి వారికి బాధ్యతలు అప్పగించే దిశగా గ్రామస్దాయిలో సమావేశమై కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతోందని వెల్లడించారు. ప్రజలలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకతను వైసిపి నాయకులు,కార్యకర్తలు అందించి పుచ్చుకొని గత వైసిపి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి నగదు రూపంలో లబ్ది చేకూర్చే చర్యలు కేవలం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే చేపట్టిందని నొక్కి చెప్పారు. ప్రజలకు ఇదే విషయాన్ని మళ్ళీ,మళ్ళీ తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిప్పిలి మల్లికార్జున రెడ్డి,మజ్జిగ కేశవ యాదవ్,కొత్తపల్లె మహేష్ బాబు,నాగిరెడ్డి,నరసింహులు నాయుడు,మహబూబ్ బాషా,చెన్నకృష్ణ,శారదా రెడ్డి,లలితా రెడ్డి,నాగమణి,మంజుల,అమ్మాజాన్,షమా పెద్దసంఖ్యలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు,సర్పంచులు,ఎంపీటీసీలు,వివిధ హోదాలో ఉన్న పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో జిల్లాలో జనసేన పార్టీని బలోపేతం చేద్దాం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం కమ్మవీధి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ మరియు జనసేన పార్టీ మదనపల్లి ఇంచార్జి గంగారపు రాందాస్ చౌదరి నేతృత్వంలో పీలేరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దినేష్,తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇంచార్జి పోతుల సాయినాథ్,పుంగనూరు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చిన్న రాయల్ మరియు మదనపల్లి ఏఎంసి చైర్మన్ జంగాల శివరాంతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారపు రాందాస్ చౌదరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లిని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో ప్రజలకు జనసేన శ్రేణులకి ఏ సమస్య వచ్చిన ఐదు నియోజకవర్గాల ఇన్చార్జిలు ఐకమత్యంగా ఉండి అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యలను పరిష్కారిస్తామని వెల్లడించారు. నెలలో కనీసం రెండుసార్లు జనవాణి కార్యక్రమం నిర్వహించి ఏ నియోజకవర్గంలో,ఏ మండలంలో వార్డులో,ఏ గ్రామంలో అయిన సమస్యలను జనవాణి కార్యక్రమంలో పిర్యాదు చేస్తే నియోజకవర్గ పరిధిలో పరిష్కారం అయితే మేమే పరిష్కరిస్తామని,అప్పటికి పరిష్కారం కాకపోతే జిల్లా మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డిని సంప్రదించి సమస్యను పరిష్కరిస్తామని,అప్పటికి పరిష్కారం కాకపోతే మా అధినాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీలో చాలా సంవత్సరాలుగా పార్టీని ముందుకు తీసుకుని వెళ్లి కష్టపడిన కార్యకర్తలకు కచ్చితంగా న్యాయం జరిగేటట్టు తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఇక్కడ మాకు సరైన రెస్పాన్స్ రాకపోయినా మా పీఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరు,మా ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరించే వరకు మా ఐదు నియోజకవర్గ ఇన్చార్జిలు కలిసికట్టుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,జనసేన సీనియర్ నాయకులు తోట కళ్యాణ్,జిల్లా జాయింట్ సెక్రెటరీలు సనావుల్లా,గజ్జల రెడ్డప్ప,రూరల్ మండలం అధ్యక్షులు రోణురు బాబు,బీసీ నాయకులు బండి మనోహర్,ఐటీ విభాగ నాయకులు కల్లూరు లక్ష్మీనారాయణ,పట్టణ అధ్యక్షులు నాయని జగదీష్,రామసముద్రం మండల అధ్యక్షులు చంద్ర శేఖర్,రామసముద్రం మండలం ఉపాధ్యక్షులు చాకలి విశ్వనాధ్,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ప్రదీప్ సింగ్,షేక్ ఫాజిల్,రాజారెడ్డి,పట్టణ సెక్రటరీలు నాగవేణి,పద్మావతి,మేకలచెరువు అర్జున,పట్టణ కార్యదర్శులు జెవిలి మోహన్ కృష్ణ,వరికోళ్ళ నాగరాజు,నవాజ్,మండల సెక్రెటరీ క్రాంతి బంగారం,గౌతమ్,బాబు,సంజీవ,కిరణ్ కుమార్ రెడ్డి,ప్రభాకర్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### టిడిపి మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ స్పష్టం



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ స్పష్టం చేశారు. శనివారం శివపురం పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ తేజస్విని,ఆర్.ఐ భరత్ రెడ్డి,ఎంపీపీ రమేష్ పూర్ణచంద్రిక,ఎంపీటీసీ రుక్మానందరెడ్డి,సర్పంచ్ గంగులమ్మ,టిడిపి మండల ఉపాధ్యక్షులు నారా శ్రీనివాసులు నాయకులు చిన్న రెడ్డి బాషా,బాలసుబ్రమణ్యం,మహేశ్వర్ రెడ్డి,బాబ్ జాన్,అక్బర్,సయ్యద్ సాబ్ వలి,విశ్వనాథ్,అడపా రామాంజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిట్టా వెంకటరమణ మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సాంకేతిక విధానం వినియోగించి భూ సమస్యల పరిష్కారానికి స్వస్తి పలికేందుకు కృషి చేస్తోందన్నారు. రీ సర్వే పూర్తయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలో భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతు బాగుంటేనే దేశం రాష్ట్రం బాగుంటాయని ఆయన స్పష్టం చేశారు.

## తుమ్మలపల్లె విలేజ్ హెల్త్ క్లినిక్ ను తనిఖీ చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ ను శనివారం జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లినిక్ లో ఉన్న వైద్య సేవలను పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం డిటిఎఫ్ స్టాటికల్ అధికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ పీ హెచ్ సి , క్లినిక్ లో ప్రజలకు ఎలాంటి వైద్య సదుపాయాలు అందుతున్నాయో ప్రత్యేకంగా తెలుసుకోవడానికి జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బృందాలు తనిఖీ నిర్వహిస్తాయన్నారు. అందులో భాగంగానే తుమ్మలపల్లి హెల్త్ క్లినిక్ ను తనిఖీ నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా నెలకు 10 పీహెచ్సీలో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

## ఉపాధి హామీ గ్రామసభల పోస్టర్ల ఆవిష్కరణ




**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** వికసిత్ భారత్ మరియు జీ రామ్ జీ గ్రామసభలకు సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి పాల్గొని, గ్రామసభల నిర్వహణకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లు మరియు పాంప్లెట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, జనవరి 5వ తేదీన మండలంలోని అన్ని పంచాయతీల్లో 'వికసిత గ్రామపంచాయతీలు, వికసిత భారత్' లక్ష్యంగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు గ్రామ అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం ఈ ప్రచార సామగ్రిని పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లకు పంపిణీ చేసి, గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు హరికృష్ణ యాదవ్,ములే వెంకటరమణరెడ్డి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ఈసి ఇందిరా ప్రియాంక, ఉపాధి హామీ పథకం సిబ్బంది మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి : కొర్రపాడుకు రూ1.20 కోట్ల నిధులు పల్లె పండుగ 2,0



**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సహకారంతో కొర్రపాడు గ్రామపంచాయతికిరూ1,20 కోట్లతో అభివృద్ధి పనులు మంజూరయ్యాయని కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సుమారుగా 75 లక్షలు మెటల్ రోడ్డు నిర్మాణానికి 25 లక్షలు అంగన్ వాడి భవన నిర్మాణం ఇతర అభివృద్ధి పనులకు 20 లక్షలు ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు పల్లె పండగ 2,0 కార్యక్రమంలో భాగంగా శనివారం కొర్రపాడు గ్రామంలో చీలి అయ్యప్ప ఇంటి వద్ద నుండి సి వెంకట సుబ్బన్న ఇంటి వరకు వికసిత భారత్ జి రామ్ జి నిధుల కింద రూ5 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి భూమి పూజ చేశారు కొర్రపాడు గ్రామానికి మరోరూ 20 లక్షలు సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు అవుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు రాబోయే రోజుల్లో కొర్రపాడు గ్రామపంచాయతిని మరింత అభివృద్ధి చేస్తామన్నారు అతిపెద్ద220కెవి సబ్ స్టేషన్ నిర్మాణం అతి త్వరలోనే రాజుపాళెమండలంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు దీని ద్వారా ఇప్పుడున్న సబ్ స్టేషన్లద్వారా గ్రామాలకు రైతులకు ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కొర్రపాడు గ్రామంలో రోడ్డుపై పారుతున్న మరుగు నీటిని పరిశీలించారు అక్కడే నిర్మాణం జరుగుతున్న మెటల్ రోడ్లు పనులను అడిగి తెలుసుకున్నారు ఇక్కడ నుంచి తొండలదిన్నె గ్రామానికి రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరారు ఎమ్మెల్యే ఆయన తనయుడు కొండారెడ్డికి కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ధనిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన సతీమణి మాజీ సర్పంచ్ జయలక్ష్మి పూల బొకేలు అందించి స్వాగతం పలికారు ఈ భూమి పూజ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డిఎంపీడీవో రామనాథరెడ్డి తాహసిల్దార్ మనోహర్ రెడ్డి పి ఆర్ డి ఈ లక్ష్మీనారాయణ రెడ్డి ఉపాధి హామీ ఎపిఓ వసంత్ కుమార్ విఆర్ఓ అశోక్ కుమార్ పంచాయతి కార్యదర్శి రామాంజనమ్మ ప్రజలు పాల్గొన్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం సోదరులు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కలసపాడు కు చెందిన దాదాపు 15 మంది ముస్లిం మైనార్టీ సోదరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం పోరుమామిళ్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంజుమన్ కమిటీ అధ్యక్షుని ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి సమక్షంలో ముస్లిం సోదరులు చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై ఆకర్షితులై ఎంతో నమ్మకంతో పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గురివి రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్ ఎంపిపి నారాయణ వైఎస్ఆర్సిపి జిల్లా యాక్టివ్ సెక్రటరీ చిత్త రాజశేఖర్ రెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ పురుషోత్తం రెడ్డి సర్పంచ్ రాంబాబు పులి వీరారెడ్డి సుబ్బారెడ్డి షరీఫ్ పాల్గొన్నారు.

## అవి కూటమి ప్రభుత్వ వైఫల్యం కాదు కడప : ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి




**కడప రూరల్ మేజర్‌న్యూస్:** రిమ్స్ ఆవరణలో నిరుపయోగంగా పడి ఉన్న 108 వాహనాల దుస్థితికి కూటమి ప్రభుత్వమే కారణమంటూ ఓ పత్రికలో వచ్చిన తప్పుడు కథనాన్ని ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి తీవ్రంగా ఖండించారు. రిమ్స్ వద్ద శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వంపై బురద చల్లడానికి వాస్తవాలను దాచి పెట్టి వార్తలు రాయటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆ వాహనాలు ఈరోజు పాలైనవి కావని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే తుప్పుపడ్డాయని స్పష్టం చేశారు. 20 23 లోనే ప్రతిపక్షంలో ఉండి ప్రచారం చేస్తున్నప్పుడే ఆ వాహనాల దుస్థితిని ఫోటోలు తీయడం జరిగిందని, నాడు వాటికి మరమ్మతులు చేయకుండా, కనీసం వాటి సామాన్లు దొంగలు ఎత్తుకెళ్తున్న పట్టించుకోని గత పాలకులు ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై నిందలు వేయడం అస్యాస్పందంగా ఉందని ఎద్దేవా చేశారు. ఫోటో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నగరానికి కొత్త ఆరు అంబులెన్స్ మంజూరు చేసి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించిందని, సూపర్ సెక్స్ పథకాల అమలులో ప్రభుత్వం బ్రహ్మాండంగా ముందుకు వెళ్తుంటే ఓర్వలేక ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019లో చంద్రబాబు నాయుడు ఎస్సీ, ఎస్టీల స్వయం ఉపాధి కోసం కేంద్ర నిధులతో మంజూరు చేసిన ట్రాక్టర్లు, ప్రొక్లైన్లు, ఆటోలను కేవలం ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అక్కస్సుతో మహిళా ప్రాంగణంలో పడేసి, నిరుపయోగంగా మార్చిన గత పాలకుల గురించి వార్త రాయాలని ఆయన సూచించారు. ఆ వాహనాల టైర్లు, బ్యాటరీలు దొంగల పాలైనప్పుడు ఎందుకు వ్రాయలేదని ప్రశ్నించారు. రిమ్స్ లో క్రాఫ్ట్ కింద మారిన వాహనాలను తొలగించి, ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకొని ప్రజలకు ఉపయోగపడేలా తీర్చి దిద్దినందుకు కలెక్టర్ తో మాట్లాడి, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. తప్పుడు రాతలు రాసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు.

## వాహనాల తనిఖీలు చేపట్టిన సీఐ రమణ



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని పార్నపల్లె గ్రామంలో రూరల్ సీఐ ఎన్.వి. రమణ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలను ఆపి లైసెన్సులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ చేసేవారు తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, అటువంటి చర్యలపై ఎలాంటి ఉపేక్ష ఉండదని సీఐ ఎన్.వి. రమణ హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం చేయాలని వాహనదారులకు ఆయన సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ఈ తనిఖీలు చేపట్టామని ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ పోటిల్లో ఆర్కేవ్యాలీ జట్టు విజయం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** హ్యాండ్‌బాల్ పోటిల్లో ఒంగోలు ట్రిపుల్ ఐటీ జట్టుపై ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ జట్టు విజయం సాధించింది. శనివారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇంటర్ క్యాంపస్ హ్యాండ్‌బాల్, సాఫ్ట్ బాల్ పోటిలను డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ప్రారంభించారు. ఈ పోటిల్లో ఆర్జియూకేటీ పరిధిలోని అన్ని ట్రిపుల్ ఐటీల జట్లు పాల్గొన్నాయి. అలాగే డైరెక్టర్ కుమారస్వామి గుప్తా మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో మెలు చేస్తాయని, వివిధ జట్లు తమ ప్రతిభను చూపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి రవికుమార్, వ్యాయామ అధ్యాపకులు పివి రమణారెడ్డి, బాలఓబయ్య, షంషాద్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయం నందు నోబెల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్,, స్టిక్కర్, డైరీ లను విద్యాశాఖ అధికారి రమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ పాఠశాలల బలోపేతం కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో ఎన్‌టిఏ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నాయకులు నల్లమల రామాంజులు, కులశేఖరరెడ్డి సుమిత, సుభాషిని, జయమ్మ నాగేశ్వర్ నాయక్ మండల( చీఫ్) అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గౌనీ పల్లి రెడ్డెన్న , పీరయ్య గౌరవ అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, రెడ్డయ్య రాజు శ్రీరాములు, దొరస్వామి నాయక్ మధుసూదన్ రెడ్డి , వెంకటరమణ నాయుడు గుడి చంద్రశేఖర్, శ్రీకాంత్ రాజేంద్రనాయుడు, గోబ్రే నాయక్ సిబ్బంది పుష్పలత, ప్రదీప్ ,వసుంధర ఖజావలి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల చదువు కోసం పోరాడిన మహిళా శక్తి సావిత్రిబాయి పూలే



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ఆడపిల్లల చదువు కోసం పోరాడిన మహిళా శక్తి సావిత్రిబాయి పూలే అని ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య తెలిపారు. శనివారం సంబేపల్లి మోడల్ ప్రైమరీ పాఠశాల నందు భారత తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు జయమ్మను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఆడపిల్లల కోసం దేశంలోనే మొదట పాఠశాలను తన భర్తతో కలిసి ప్రారంభించారని కొనియాడారు. ఆమె బాలికల విద్య కోసం నిరంతరం కృషి చేశారన్నారు. అటువంటి మహనీయుల సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పవన్ కుమార్ రాజు ఉపాధ్యాయులు రెడ్డన్న, వెంకటరామరాజు,నాగేశ్వర్ నాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరుని కలసిన జనసేన మండల అధ్యక్షుడు చంద్రశేఖర్



**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** రామసముద్రం మండలం,చెంబకూరు గ్రామానికి చెందిన జనసేన మండల అధ్యక్షుడు మదనపల్లిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టర్ నిశాంత్ కుమార్ నికలసి శుభాకాంక్షలు తెలియజేశారు.చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలోని రోడ్ల సమస్యలపై మరియు మదనపల్లి రోడ్డు పరిస్థితి బాలేదని కలెక్టరుకి తెలియజేయడం జరిగిందన్నారు.అనంతరం డీఎస్పి మహేంద్రను కలసి వారికి శుభాకాంక్షలు తెలియచేసినట్లు జనసేన మండలాధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ సనావుల్లా,ఏఎంసి డైరెక్టర్ గడ్డం,మండల నాయకులు కేఎం బాబు మంజునాథ్,రాము,గౌతమ్,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మంత్రిపై వ్యక్తిగత దూషణలకు దిగడం మంచి పద్ధతి కాదు

### శిలాఫలకాల ధ్వంసాన్ని ఖండించిన టిడిపి నాయకులు - రాయచోటి అభివృద్ధిలో కలిసికట్టుగా పని చేద్దాం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలకు దిగడం మంచి పద్ధతి కాదని సంబేపల్లి మండల టిడిపి నాయకులు మడితాటి రవీంద్రారెడ్డి వంగిమల్ల శివప్రసాద్ రెడ్డిలు పేర్కొన్నారు. శిలాఫలకాలు బ్యానర్లు మంత్రి ఫోటోలను ధ్వంసం చేయడాన్ని ఖండించారు. శనివారం సంబేపల్లిలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా తరలింపు పై వైసీపీ వారు సోషల్ మీడియా వేదికగా చేస్తున్న దుష్ప్రచారాలను మానుకోవాలన్నారు.వ్యక్తిగత దూషణలతోపాటు మంత్రి కుటుంబాన్ని టార్గెట్ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. శిలాఫలకాలపై ఉన్నమంత్రి ఫోటోలను డామేజ్ చేయడం ధ్వంసం చేయడం బ్యానర్లు చించడం వంటి చర్యలకు పూనుకోవడం మన సంస్కృతి కాదన్నారు ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించమని ఎలాంటి చర్యల కైనా సిద్ధమేనని హెచ్చరించారు. ప్రజాభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా మనకు సేవలందిస్తున్నారని అటువంటి నాయకుడికి సహకరించాలన్నారు.రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరం కృషి చేసేందుకు ముందుకు రావాలన్నారు. శిలాఫలకాలు ధ్వంసం చేయడం అనాగరిక చర్య అని ప్రతిపక్షాలు ప్రజలకు ఏమిసందేశాన్ని ఇవ్వాలో దీనిని బట్టి అర్థమవుతుందన్నారు. జిల్లా మార్పు పై తమ నాయకుడు రాంప్రసాద్ రెడ్డి టిడిపి అభిమానులు నాయకులు కార్యకర్తలు చాలా మదన పడుతున్నారని కానీ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి ఎలా తీసుకెళ్లాలి తిరుపతి కడప లాంటి ప్రాంతాలకు దీటుగా మన నియోజకవర్గాన్ని నిలబెట్టాలని అందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. శిలాఫలకాలపై బొమ్మలను చెరిపి వేయచ్చు కానీ మంత్రి గుండెల్లో ఉన్న ప్రజా అభిమానాన్ని ఎవరు చెరిపి వేయలేరని రాయచోటి ప్రాంత అభివృద్ధి కోసం కలిసికట్టుగా ముందుకు వెళ్లదామన్నారు.

## ఘనంగా యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** రామసముద్రం మండలం,చెంబకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు యుటిఎఫ్ క్యాలెండర్-2026ని విద్యాశాఖ అధికారిణి హేమలత చేతుల మీదుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు హేమలత విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై,నిత్యం పోరాటంలో తను ముందుంటారని,న్యాయం కోసం ఎంత దూరమైన వెళ్లి ఉపాధ్యాయులకు న్యాయం జరిగే వరకు తాను ముందుండి న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.అనంతరం పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు స్టడీ మెటీరియల్ జిల్లా అధ్యక్షురాలు కే.హేమలత అందించడం జరిగింది.అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిని హేమలత,యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు కే.హేమలతలను ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించి వారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ సేవ పథకం ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు



**రాజంపేట మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం 2 ఆధ్వర్యంలో మిట్టమీదపల్లి నందు ఏడు రోజుల పాటు జరిగే ప్రత్యేక శిబిరాన్ని శనివారం ప్రారంభించినట్లు జాతీయ సేవా పథకం విభాగం 2 అధికారి డాక్టర్ ఎల్.రాజ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి పురుషోత్తం మాట్లాడుతూ వారం రోజుల పాటు జరిగే ఈ శిభిరం నందు వివిధ కార్యక్రమాలు నిర్వహించి పలు సాంఘీక అంశాలపై ప్రజలను జాగృతం చేస్తారని తెలిపారు. కళాశాల జాతీయ సేవా పథకం విభాగం 1 అధికారి శ్రీ వెంకట నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. జమాల్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు సమాజ సేవలో పాల్గొనలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు శివరామి రెడ్డి, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు శివయ్య, సుభాషిణి, పాఠశాల ఉపాధ్యాయులు రమణ పాల్గొన్నారు. ప్రారంభించవం అనంతరం స్వచ్ఛత కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైయస్సార్ కడప జిల్లా నూతన బోర్డులు ఏర్పాటు




**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేటను అన్నమయ్య జిల్లాలో నుంచి తొలగించి వైయస్సార్ కడప జిల్లాలోకి కలిపిన తరువాత రాజంపేట పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల బోర్డులకు అనేక ప్రాంతాల్లో అన్నమయ్య జిల్లా పేరునుతొలగించి వైఎస్ఆర్ కడప జిల్లాగా మార్పు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజంపేట మండలం తాసిల్దారు కార్యాలయ బోర్డును కూడా అన్నమయ్య జిల్లా ను తొలగించి వైఎస్ఆర్ కడప జిల్లాగా రూపొందించి నూతన బోర్డును ఏర్పాటు చేశారు. అలాగే రాజంపేట మండల తాసిల్దార్ పీర్ మున్ని ఆదేశాల మేరకు మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, ఊటుకూరు విఆర్ఓ శివరాజ హైవేలలో ప్రధాన బైపాస్ రోడ్లలో వైయస్సార్ కడప జిల్లా ప్రారంభం అంటూ సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. పుల్లంపేట మండలం జాగవారిపల్లి క్రాస్ నుండి మరియు మందరం కొత్తపల్లి వద్ద, అలాగే సుండుపల్లి వద్ద వైయస్సార్ కడప జిల్లా సరిహద్దు బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. రాజంపేట వైయస్సార్ కడప జిల్లాగా రూపాంతరం చెందడంతో రాజంపేట పట్టణంలో నీ ప్రజలు వైయస్సార్ కడప జిల్లాలో కలపడం కొంతమంది సంతృప్తిగాను రాజంపేటను జిల్లా చేయలేదన్న ఆవేదంలో మరికొందరు అసంతృప్తిగా ఉంటూ ఈ రాజకీయ అంశాలపై చర్చించుకుంటూ ఉన్నారు.

## నూతన జిల్లా అభివృద్ధికి బాటలు వేయండి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి కేంద్రంగా నూతనంగా ఏర్పాటయిన మదనపల్లి జిల్లా అభివృద్ధికి బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ని ఏపీఎస్ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు,టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) కోరారు.శనివారం జిల్లా కలెక్టరుని ఆయన చాంబరులో స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్,రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ తోపాటు ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాగూరు వలి మాట్లాడుతూ అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణం,చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మదనపల్లె జిల్లా కేంద్రం కావడంతో సర్వత్ర హర్షం వ్యక్తమవుతోందన్నారు.కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కనుబిల్లి,జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు,డీఎస్పీ మహేంద్ర,డీఈవో సుబ్రహ్మణ్యం తదితర సమర్ధవంతమైన అధికార బృందం జిల్లా కేంద్రంలో కొలువు తీరడం శుభ పరిణామన్నారు.ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా,అధికార యంత్రాంగం కలయికలో మదనపల్లి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆయన ఆకాంక్షించారు.

సూర్య www.suryaa.com
ఆదివారం 04 జనవరి 2026

# ప్రతి రైతుకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలి



సంబేపల్లి మేజర్‌న్యూస్ : రీ సర్వే జరిగిన గ్రామాలలోని ప్రతి రైతుకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు తెలిపారు. శనివారం సంబేపల్లి సచివాలయంలో జరుగుతున్న రెవెన్యూ గ్రామ సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్పీఎంలలో తప్పులు ఉన్న రైతులు ఉమ్మడి ఎల్పీఎంలు కలిగిన రైతులు సరి చేసుకుని కొత్త పాస్ పుస్తకాలు పొందాలన్నారు. రైతుల బయోమెట్రిక్ తీసుకొని పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ సందేపల్లి రెవెన్యూ గ్రామంలో 160 సర్వే నెంబర్లకు గాను 1440 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు 428 ఖాతాలకు గాను506 పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయన్నారు. మదర్ ఎల్ పి ఎం1007 ఉండగా 1182 గా విభజించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి ఆర్ ఐ శ్రీనివాస్ నాయక్ వీఆర్వో మల్లీశ్వరి రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ భవనాన్ని పరిశీలించిన ఎస్పీ ధీరజ్



మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా ఏర్పాటైన నేపథ్యంలో ఇప్పటికే జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగింది.కాగా జిల్లా ఎస్పీ కార్యాలయం ఏర్పాటు కోసం అనేకమార్లు పలు భవనాలను పరిశీలించిన అధికారులు ఆఖరికి మదనపల్లె ఆరోగ్యమాత స్కూల్ సమీపంలో ఉన్న రేస్ బీఈడీ కళాశాల భవనాన్ని ఎంపిక చేశారు.ఈ మేరకు రెండు రోజులుగా ఎస్పీ కార్యాలయం రూపుదిద్దుకుంటోంది.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి డీఎస్పీ మహేంద్రతో కలిసి శనివారం ఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించారు.ఎస్పీ కార్యాలయ ఆవరణలో ఉన్న అన్ని శాఖలకు ఏఏ భవనాలు అనుకూలంగా ఉంటాయో పరిశీలించి తగు సలహాలు,సూచనలు చేశారు.ఇకనుంచి ఎస్పీ కార్యాలయం నుంచి అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ స్పష్టం చేశారు.ఎస్పీ వెంట జిల్లా పోలీసు అధికారులు ఉన్నారు.

# బొప్పాయి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



కలికిరి మేజర్‌న్యూస్: శనివారం వాల్మీకిపురం మండలంలోని తాటిగుంటపల్లి గ్రామంలోని రైతు శ్రీరాములు సాగు చేస్తున్న బొప్పాయి పంటను కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి శాస్త్రవేత్తలు డాక్టర్ వై. పీరు సాహెబ్ మరియు డాక్టర్ కె.మాధురి పరిశీలించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వేరుకుళ్ళు తెగులు ఆశించిందని వాటి లక్షణాలు గమనించినప్పుడు వేర్లు కుళ్ళిపోయి మొక్కలు అక్కడక్కడ చనిపోతున్నాయని తెలిపారు, దీని నివారణగా, తెగులు ఆశించిన మొక్కల్ని పీకి దూరంగా వేసి తర్వాత 1 లీటరు ట్రైకోడెర్మా మరియు సూడోమోనాస్ 200 లీటర్ల నీటిలో కలిపి మొక్క మొదళ్ళ దగ్గర పోయాలని సూచించారు. ఆకుముడత తెగులు లక్షణాలైనా ఆకులు సన్న తీగలాగా మారడం గమనించడం జరిగిందని, తెగులు ఆశించిన ఆకుల్ని పీకి దూరంగా వేసి కాల్చివేయాలని తెలిపారు. దీని నివారణగా వేప నూనె 5 మి.ల్లీ/లీ నీటికి మరియు అసిపేట్ 1.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. సూక్ష్మ పోషకాల నివారణగా 5 గ్రాముల ఫార్ములా-4 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు.

# మహిళా విద్యకై సావిత్రి బాయి పూలే సేవలు చిరస్మరణీయం
## కొనియాడిన బిసిహెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : మహిళల విద్య,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వీరనారి సావిత్రి బాయి పూలే అని బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడెం రాజశేఖర్ పేర్కొన్నారు.శనివారం స్థానిక నీరుగట్టువారిపల్లి మార్కెట్ యార్డ్ ఎదుట పూలె విగ్రహం వద్ద సావిత్రి బాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరాం హాజరయ్యారు.ఈ సందర్బంగా మహిళా కార్యకర్తలకు కండువాతో సన్మానించారు.అనంతరం జంగాల శివరాం మాట్లాడుతూ మదనపల్లి మార్కెట్ యార్డ్ వద్ద సావిత్రిబాయి పూలే విగ్రహం ఏర్పాటుకు తమవంతు సహాయ,సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.మహిళల విద్య అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.బీసీహెచ్ పిఎస్ అధ్యక్షులు బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ దేశ తొలి మహిళా ఉపాధ్యాయు రాలు,మహిళల విద్య, సమాన హక్కుల కోసం కృషి చేసిన తొలితరం ఉద్యమకారిణి,ప్రముఖ రచయిత్రి సావిత్రి బాయి పూలె అని గుర్తు చేశారు.దళిత,బహుజన స్త్రీ జనోద్ధరణ,మహిళా విద్యకు తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శ మహిళ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రి బాయి పూలే అన్నారు.భర్త ఆశయాలకు అనుగుణంగా సావిత్రిబాయి పూలే నడుచుకొని ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.కుల మత బేదాలకు అతీతంగా విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన గొప్ప మహిళ సావిత్రి బాయి పూలే అన్నారు.ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిసిహెచ్ పిఎస్ నాయకులు వై.వి శేఖర్ నాయుడు,ఏఈ రాయల్ బాబు,ఖరామత్ బాషా,చౌడం రామాంజ నేయులు, సిద్దయ్య, మోహన్, లక్ష్మీ నారాయణ,చంద్రయ్య,మహేష్,వెంకటరమణ,మల్లికా,పార్వతి,అనురాధలు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జన్మదిన శుభాకాంక్షలు



కలికిరి మేజర్‌న్యూస్: -ఎంపీపీస్ కె.రెడ్డివారిపల్లి, కలికిరి లో ఏపీ టీటీచర్స్ ఫెడరేషన్అన్నమయ్య(మదనపల్లి) జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల తల్లి, పూర్వ ఆదర్శ గురువు, తొలి మహిళా ఉపాధ్యాయిని మహోన్నత సేవలను అందరు స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా పాఠశాలలో నేడు విధ్యార్థులూ, ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ కలిసి సావిత్రి బాయి పూలే కి నివాళులు అర్పించి, ఆమె మహిళలకు విద్యను అందించడానికి చేసిన కృషి ని కొనియాడారు.ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం - ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : ప్రజాసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం చేశారు.శనివారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా పలు సమస్యలతో నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన ప్రజల వద్ద ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్నామన్నారు.ఇందుకు అధికారులు సైతం ఎంతో కృషి చేస్తున్నారన్నారు.ప్రస్తుతం మదనపల్లి జిల్లా కేంద్రం కావడంతో ప్రజా సమస్యలు పెరిగే అవకాశం ఉందన్నారు.క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ ఇక్కడే అందుబాటులో ఉండడం ద్వారా ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు.అనంతరం ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ చౌదరి,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బైక్ ఆటో ఢీకొన్న ఘటనలో ఐదుగురికి గాయాలు



రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని మైసూరు వారిపల్లి సమీపంలో కడప,రేణిగుంట ప్రధాన జాతీయ రహదారిపై శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు, ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి.హుటాహుటిన స్థానికులు అంబులెన్స్ సమాచారం ఇవ్వగా వారు అందిన వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని వెంటనే తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.దీని కంతటికి వేగంగా పోవడమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు.నిదానమే ప్రధానం అన్న సామెతను పూర్తిగా విస్మరించారని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



పెద్ద తిప్పసముద్రం. మేజర్‌న్యూస్ :మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరు పాక్షేశ్వర స్వామి ఆలయంలో శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.శివాలయంలో శనివారం సాయంత్రం 5 గంటలకు శివాలయంలో భక్తుల సమక్షంలో ఆరుద్ర నక్షత్రం పునస్కరించుకొని వేద పండితుల చేత వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

# క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం

**ఎస్.పి నచికేత్ విశ్వనాథ్**



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం పెంపొందుతుందని జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వార్షిక పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ పోటీలు-2025 ను ఎస్పీ ప్రారంభించారు. ప్రారంభ సూచకంగా బెలూన్లు, కపోతాలను ఎగురవేశారు. జిల్లాకు చెందిన జాతీయ స్థాయి హాకీ క్రీడాకారులు, ఎ.ఆర్ హెడ్ కానిస్టేబుళ్లు ఎం.ఎస్ విజయభాస్కర్, విజయ్ కుమార్, ఫుట్ బాల్ క్రీడాకారుడు జి.రాజశేఖర్ లు ఎస్పీ కి క్రీడా జ్యోతిని అందించగా క్రీడాజ్యోతిని వెలిగించి స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ ను ప్రారంభించారు. ముందుగా పోటీల్లో పాల్గొనే సబ్ డివిజన్ లకు చెందిన పోలీసు క్రీడాకారుల మార్చ్ పాస్ట్ ను ఆయన తిలకించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బందిలో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి 'పోలీస్ స్పోర్ట్స్ మీట్' ఎంతో దోహదపడుతుందని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ఆటల్లో పాల్గొనాలని, గెలుపోటములు ముఖ్యం కాదని తెలిపారు. నిరంతరం విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బందికి ఈ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారిలో ఉన్న క్రీడాప్రతిభకు గుర్తింపు వస్తుందన్నారు. క్రమశిక్షణ, పోలీస్ సిబ్బంది మధ్య మరింత సమన్వయం పెంపొందేందుకు ఈ క్రీడలు దోహదపడతాయన్నారు. ఈ నెల 3, 4 5 వ తేదీలలో వరుసగా మూడు రోజులు పాటు సాగే ఈ స్పోర్ట్స్ మీట్ లో 6 పోలీస్ సబ్ డివిజన్లకు సంబంధించిన టీమ్ లు (కడప, మైదుకూరు, పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, డి.ఎ.ఆర్ ) కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగుపందెం, హైజంప్, లాంగ్ జంప్, క్రికెట్, షటిల్ మొదలగు క్రీడలలో పాల్గొంటారని అన్నారు. లీగ్ మ్యాచులలో విజేతలుగా నిలిచిన వారు ఫైనల్స్ లో తలపడనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ . కె.ప్రకాష్ బాబు , ఎ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, కడప డిఎస్పీ . ఎ.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి శ్రీమతి పి. భావన, జమ్మలడుగు డి.ఎస్.పి కె.వెంకటేశ్వర రావు, మైదుకూరు డి.ఎస్.పి జి. రాజేంద్ర ప్రసాద్, పులివెందుల డి.ఎస్పీ బి.మురళి ఆర్.ఐ లు శివరాముడు, శ్రీశైల రెడ్డి, టైటస్, సోమశేఖర్ నాయక్, నగరంలోని సీఐలు, ఎస్.ఐ లు, ఆర్ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

# బాలికల విద్యకు సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి

**హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి**



వేంపల్లె మేజర్ న్యూస్:బాలికల విద్యకు సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులరెడ్డి కొనియాడారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, బాలిక విద్యకు తన జీవితాన్నే ధారబోసి సమాజంలో చైతన్యం కలిగించిన ధీర మహీళా సావిత్రిబాయి పూలే అని అన్నారు. అలాగే వివిధ విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయుని కృష్ణవేణి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌కు - జాతీయ అవార్డుబెస్ట్ ప్రొఫెషనల్ స్కిల్ ట్రైనింగ్ అకాడమీగా గుర్తింపు

**బెంగళూరులో జాతీయ స్థాయి అవార్డు ప్రదానం**

**యువత ఉపాధికి నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సేవలకు గుర్తింపు**



కడప మేజర్ న్యూస్: స్కిల్ డెవలప్‌మెంట్ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ సంస్థకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. బెంగళూరులో ఘనంగా నిర్వహించిన ఇండియన్ 'స్ బిజినెస్ ఐకానిక్ అవార్డ్స్ 18వ ఎడిషన్ కార్యక్రమంలో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌కు బెస్ట్ ప్రొఫెషనల్ స్కిల్ ట్రైనింగ్ అకాడమీ అవార్డు వరించింది, ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు, సంస్థ అందిస్తున్న నాణ్యమైన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ, ఉపాధి కేంద్రిత కోర్సులు, యువత భవిష్యత్తును తీర్చిదిద్దే కృషికి దక్కిన గౌరవంగా నిలిచింది, సంస్థ తరఫున ఈ అవార్డును ఉదయగిరి రాజా డైరెక్టర్ కర్ణాటక రాష్ట్ర ప్రాజెక్ట్స్ వారు అధికారికంగా స్వీకరించారు, 2016 సంవత్సరంలో స్థాపించబడిన నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్, అప్పటి నుండి స్కిల్ డెవలప్‌మెంట్ రంగంలో నిరంతర సేవలందిస్తూ యువతకు ఉద్యోగోన్ముఖ శిక్షణ అందించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోంది, ఈ సంస్థ ఎన్ఎస్ డీసి అప్రూవ్డ్ ట్రైనింగ్ పార్ట్నర్‌గా, అలాగే డీడీయూ - జికెవై ,పిఎంకెవి వై, ఇఎస్ డీఎం వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల కింద ప్రాజెక్ట్ ఎంప్లామెంటింగ్ ఏజెన్సీగా విశేషంగా సేవలందిస్తోంది, ఇప్పటివరకు 14,000 మందికి పైగా అభ్యర్థులకు శిక్షణ అందించగా, 11,000 మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం సంస్థ సాధించిన ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది, మార్కెట్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని డిమాండ్ ఆధారిత కోర్సులు, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ మాడ్యూళ్లు అందించడం నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రత్యేకతగా గుర్తింపు పొందింది, ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ అవార్డు మా బృందం చేసిన కృషికి లభించిన గౌరవం, యువతకు నైపుణ్యాధారిత విద్య, స్థిరమైన ఉపాధి కల్పించడమే మా ప్రధాన లక్ష్యం, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవలందిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడతాం అని తెలిపారు, ఈ జాతీయ అవార్డుతో నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ స్కిల్ ట్రైనింగ్ రంగంలో విశ్వసనీయ సంస్థగా తన స్థానాన్ని మరింత బలపరుచుకుంది, ఇది కేవలం సంస్థకు మాత్రమే కాకుండా, కడప జిల్లా సహా రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడుతున్నారు..

# రహదారి భద్రతా వారోత్సవాలు




**ఖాజీపేట,మేజర్‌న్యూస్:** రహదారి భద్రత- ప్రాణరక్ష, సురక్షితంగా ప్రయాణించండి... క్షేమంగా ఇంటికి చేరుకోం డి... (సడక్ సురక్ష-జీవన్ రక్ష) అనే ప్రచార సం దేశంతో రాయలసీమ ఎక్స్ ప్రెస్ హైవే ప్రైవేట్ లిమి టెడ్ ఆధ్వర్యంలో కడప- కర్నూల్ జాతీయ రహదారి (ఎన్హెచ్-40 కారిడార్) లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఖాజీపేట టోల్ ప్లాజా వద్ద శనివారం నిర్వహించారు. రహదారి భద్రత, ప్రమాదాల నివారణ కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇం డియా సహకారంతో జనవరి నెలాఖరు వరకు అవ గాహన కార్యక్రమం కొనసాగుతోంది. రహదారి వినియోగదారులలో అవగాహన కల్పించడం, ప్రమాదాల సంఖ్య తగ్గించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, కార్లు, భారీ వాహనాల డ్రైవర్లతో నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించనున్నారు. టోల్ ప్లాజాలు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, సమీప గ్రామాల్లో అవ గాహన పోస్టర్లు, నినాదాలు క్షేత్రస్థాయి చర్చలద్వారా ప్రజలను చైతన్యపరచనున్నారు. అవగాహన కల్పించే ప్రధానాంశాలు...ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు తప్పని సరిగా సీటు బెల్టు ధరించాలి. అతివేగం, మద్యం సేవించి వాహనం నడప కూడదు. పాదచారులు రోడ్డు దాటడానికి జీబ్రా క్రాసింగ్, ఫుటోవర్ బ్రిడ్జిలను (ఎఫ్ఎబీఎస్) మాత్రమే ఉపయోగించాలి. డ్రైవింగ్ చేసే సమయంలో మొబైల్ ఫోన్ వాడకాన్ని పూర్తిగా నివారించాలి. వాహనాలను కేవలం నిర్దేశించిన పార్కింగ్ స్థ లాలు, ట్రక్-లే-బైస్ వద్ద మాత్రమే నిలపాలి. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కోసం జాతీయ రహదారి హెల్ప్ లైన్ నంబర్1033, ప్రాజెక్టు కంట్రోల్ రూమ్ నంబర్ 7036500054 ద్వారా సేవలను ఉపయోగించు కోవచ్చు. .రహదారి భద్రత సామూహిక బాధ్యతరహదారి భద్రత అనేది



మనందరి సాంఘిక డ్రైవింగ్ మనం బాధ్యత. చేసేటప్పుడు పాటించే చిన్నపాటి జాగ్ర త్తలు ఎంతో విలువైన ప్రాణాలను కాపాడతాయి. మా సంస్థ (రాయల సీమ ఎక్స్ప్రెస్ హైవే లిమిటెడ్) మెరుగైన మౌలిక సదుపాయాలను అందించడమే కాకుండా ప్రయాణికుల భద్రత కోసం 24 గంటలూ అందుబాటులో ఉండే అత్యవసర స్పందన వ్యవస్థను ఏర్పాటు చేసింది. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబం ధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానం చేరు కోవాలని మేము కోరుకుంటున్నాం. రహదారి భద్రత-ప్రాణ రక్ష, సురక్షితంగా ప్రయాణించం డి-క్షేమంగా ఇంటికి చేరుకోండి.. అనే నినాదం తో నెల రోజుల పాటు విస్తృత అవగాహన కార్య క్రమాలు నిర్వహిస్తున్నాం.

**- వి.మదన్ మోహన్, ప్రాజెక్ట్ హెడ్**

# అన్నాభిషేక అలంకరణలో స్వయంభు లక్ష్మీ నరసింహస్వామి





**బద్వేల్ మేజర్‌న్యూస్..** బద్వేల్ నియోజకవర్గం వల్లెర వారి పల్లె గ్రామం లో వేలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం,పౌర్ణమి, అరుద్ర నక్షత్రం ధనుర్మాసం సందర్భంగా స్వామి, అమ్మ వారికి వేకు జాము నుంచి ప్రత్యేక హోమం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది,తదుపరి స్వామి అమ్మ వాళ్లకు అన్నాభిషక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి అమ్మవార్లను పూజ చేసిన అన్నముతో అత్యంత వైభవంగా అలంకరించారు. అనంతరం దేవత మూర్తులను అన్నాభిషేకంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు పెంచలయ్య స్వామి మాట్లాడుతూ స్వామి వారు శివ జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం అని విష్ణు దేవుని వారం శనివారం అని అలాగే పౌర్ణమి కలయికతో రావటం చాలా ఆరుద గా వస్తుంది అని అలాగే ఆలా వచ్చిన రోజున స్వామి వారిని దర్శించుకోవడం వలన ఎన్నో జన్మల సుకృత ఫలాలు కలుగుతాయని అందుకోసం స్వామి వారు శివ కేశవ అవతారం గా అన్నభిషేకం నిర్వహించడం వచ్చిన,తదుపరి భక్తులు మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా స్వామి అమ్మ వారు అలంకరణ ఉన్నది అని అలాగే స్వామి వారికి ప్రతి శనివారం ప్రత్యేక అలంకరణలో ఉంటారు అని వచ్చిన ప్రతి ఒకరికి మంచి గా చూసుకొని ఎటువంటి లోటు లేకుండా అని సదుపాయలను ఆలయ నిర్వాహకులు చేస్తున్నారని మాకు కూడా మనసు కు ప్రశాంతం ముగా ఉంటుంది అని తెలియజేశారు తదుపరి అన్నప్రసాద కైంకర్యం నిర్వహించడం జరిగినది అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైపస్ వ్యాధిపై అవగాహన



**రామాపురం మేజర్‌న్యూస్ :** డాక్టర్ కే వినోద్ కుమార్ ఆధ్వర్యంలో స్క్రబ్ టైపస్ వ్యాధిపై ఆందోళన చెందొదని కొత్తపల్లి. రామాపురంమలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేల గడ్డి యందు క్రిములు వల్ల వచ్చే స్క్రబ్ డైపర్స్ వ్యాధిపై అందరిలోనూ ఆందోళన ఉందని దీనికి ఎవరు భయపడకూడదు అన్నారు. స్క్రబ్ టైంపాస్ వ్యాధి వికెట్స్ య రికార్ట్స్య బ్యాక్టీరియా సంక్రమణ కలిగి ఉన్న చిక్కర మైండ్స్ కుట్టిన వ్యక్తి ఈ వ్యాధి వస్తుందని రక్త పరీక్షలు ద్వారా కనుగొన్నారని ఈ వ్యాధి వ్యక్తి నుండి వ్యక్తికి రాదని ప్రాణాంతకమే లేదని ఆయన వివరించారు. ఈ వ్యాధికి వ్యాక్సిన్లు లేవని వ్యాధి నివారణ చర్యలో భాగంగా ఎలుకలు చుంచు చిట్టీ ఎలుకలు పందికొక్కులు నిర్మూలించాలని ఆయన తెలియజేశారు. ఇవి సంచరించే ప్రాంతాలలో గడ్డిపై నిద్రించుట కూర్చుట చేయరాదన్నారు. గడ్డి పైన గమాక్సల్ మలాథియన్ పిచ్చికారి చేయాలన్నారు వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రేఖ నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. సుబ్బయ్య. క్రిస్టఫర్. నాగాంజనమ్మ. శ్రావణి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై గ్రామసభలు

సంబేపల్లి మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దేశ ప్రజల ఆమోదం కోసం జనవరి 5వ తేదీ మండల వ్యాప్తంగా సచివాలయాల యందు సచివాలయాల యందుగ్రామసభలు నిర్వహిస్తున్నట్టుఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి ఏపిఓ రెడ్డి జవహర్ ఓ ప్రకటనలో తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరం నుండి ఉపాధి హామీ చట్టం స్థానంలో వికసిత భారత్ రోజ్ గార్ మరియు ఆజీవికా మిషన్ చట్టం 2025 మార్పుపై ఉపాధి హామీ శ్రామికులకు. రైతులకు. గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం గ్రామ సభ చేపట్టినట్లు తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ అధ్యక్షత వహిస్తారన్నారు. గ్రామంలోని ఉపాధి కూలీలు రైతులు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు ఎంపిటిసి లు. జెడ్పిటిసి. మండల అధ్యక్షులు నాయకులు సచివాలయ సిబ్బంది డ్వాక్రా సంఘాల సభ్యులు ప్రజలు హాజరు కావాలని తెలిపారు.

## డీఈఓని ఘనంగా సన్మానించిన డాక్టర్ ఎన్.సేతు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నూతన జిల్లా కేంద్రంగా ఏర్పాటైన మదనపల్లె అన్నమయ్య జిల్లాలో అన్నిశాఖల అధికారులు కొలువుదీరారు. ఇటీవల జిల్లా విద్యాశాఖ అధికారిగా డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరించిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో శనివారం విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతును తమ పాఠశాలకు డీఈఓను ఆహ్వానించారు. దీంతో డీఈఓ విజయభారతి పాఠశాలను సందర్శించారు. ముందుగా డీఈఓను డాక్టర్ ఎన్.సేతు సాదరంగా ఆహ్వానించి వెంకటేశ్వరస్వామి ప్రతిమ బహూకరించి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పాఠశాలలో విద్యాప్రమాణాలు,మౌలిక సదుపాయాలు బేషుగ్గా ఉన్నాయని ప్రశంసించారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ డీఈఓ సుబ్రహ్మణ్యం ఎంతో సమర్థవంతమైన అధికారి అని ఆయన సారధ్యంలో జిల్లాలో విద్యాశాఖ ప్రగతి పథంలో పయనిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓతోపాటు మదనపల్లె విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# వృద్ధురాలు షంషాద్ బీ భూ సమస్య పరిష్కారానికి కలెక్టర్ హామీ

### కబ్జాదారులపై చర్యలకు మండల తహసిల్దారుకి ఆదేశం

### బాధితురాలికి అండగా నిలిచిన కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,రాయచోటి నియోజకవర్గం గాలివీడుకు చెందిన వృద్ధురాలు షేక్ షంషాద్ బీ (84) భూ సమస్యపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సానుకూలంగా స్పందిస్తు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ ఎపి రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల రమణయ్య,అన్నమయ్య జిల్లా కన్వీనర్ పోరెడ్డి రమణారెడ్డిలు తెలిపారు. శనివారం అన్నమయ్య జిల్లా మదనపల్లె కలెక్టర్ కార్యాలయం ఎదుట భూ బాధితులతో కలసి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరుని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరుకి భూకబ్జాలో అధికారుల వ్యవహార శైలి గురించి ఫిర్యాదు చేశారు. నకిలీ పత్రాలతో వృద్ధురాలిని ఇబ్బంది పెడుతున్న నన్నేసాబ్,అఫ్జల్ వారి అనుచరుల దాడులను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని మండల తహసిల్దార్ మరియు ఎస్ఐకి ఆదేశాలు ఇచ్చినట్లు బాదితులు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించిన విధానం సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. కమ్యూనిస్ట్ మార్క్సిస్ట్ పార్టీ ఎపి రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల రమణయ్య మాట్లాడుతూ ఇటీవల అన్నమయ్య జిల్లాలో భూ కబ్జాలు,కబ్జాదారుల ఆగడాలు అధికమయ్యాయని పేర్కొన్నారు. ఇందుకు షేక్ షంశాద్ బి ఉదంతమే ఉదాహరణ అని



సూచించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి సమస్యను పరిష్కరించని పక్షంలో అమరావతి కేంద్రంగా ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లడానికి వెనకాడబోమని హెచ్చరించారు. బాధిత కుటుంబ సభ్యురాలు శంషాద్ బి మాట్లాడుతూ తమకు వ్యవసాయమే జీవనాధారమని భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమపై నన్నేసాబ్,అఫ్జల్ వారి అనుచరులు తరచూ దాడులు చేస్తూ,భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. వారి నుంచి తమకు రక్షణ కల్పించడంతోపాటు తమ భూమిపైకి రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు మార్క్సిస్ట్ పార్టీ నాయకుడు హరి,రామచంద్రయ్యలు పాల్గొన్నారు.

# ఊటుకూరులో మన ఊరు స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం

**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీలో శనివారం ఎంపీడీవో పి.వరప్రసాద్ ఆధ్వర్యంలో మన ఊరు స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటి పరిసరాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను, మట్టిదిబ్బలను , చెత్తకుప్పలను జెసిబి లు పెట్టి తొలగించి గ్రామాన్ని పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ని ప్రజలు తమ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రతిరోజు వచ్చే బండ్లలో తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా వేసి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్తను గ్రామపంచాయతీ వారికి ఇచ్చి చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం గత సంవత్సరం డిసెంబరు 24వ తేదీ నుండి ఈనెల నాలుగో తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ సంవత్సరం నుంచి వచ్చే ఇంటి పన్నులు చెల్లింపును ప్రభుత్వం ఆన్లైన్ చేసి స్వర్ణ పంచాయితీ అనే వెబ్సైట్లో చెల్లింపు చేసుకునే విధంగా రూపొందించిందని కావున ప్రజలు స్వర్ణ పంచాయతీ వెబ్సైట్ ద్వారా గాని లేదా తమ గ్రామ పంచాయతీల కార్యాలయాల వద్దకు వెళ్లి గాని ఇంటి పనులు పెండింగ్ లేకుండా పూర్తిగా చెల్లించుకోవాలన్నారు. అలాగే త్వరలో ప్రభుత్వం నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా గ్రామ శుభ్రత పై ఓటింగ్ కార్యక్రమం రూపొందించబోతుందని ప్రజలు ఈ కాల్స్ కు స్పందించి తమ అభిప్రాయాలను అందులో జత చేసి చెత్త సేకరణ జరుగుతుంటే మీ



అభిప్రాయం అవును అయితే ఒకటి నొక్కండి అని, కనీసం వారానికి రెండు రోజులైనా చెత్త సేకరణ జరుగుతుందా అని అడిగినప్పుడు అవునయితే ఒకటి నొక్కండి అని అడిగి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తుందని కావున ప్రజలు వారి వారి అభిప్రాయాలను అందులో తెలపవలసిందిగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మన ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం మన బాధ్యత అన్నారు. అలాగే మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎం బాల మునిస్వామి, ఊటుకూరు సర్పంచ్ ఈశ్వరయ్య , పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కె శ్రీధర్, ఊటుకూరు ఇంజనీరింగ్ అసిస్టెంట్ అచ్యుత్, వెంకటయ్య, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగిల్ విండో అధ్యక్షుడు నువ్వే ఒక కోవర్టు

### ఏ పార్టీ కోసం పని చేసి కేసులు పెట్టించుకున్నావు

### వైఎస్ఆర్ సీపీ జిల్లా లీగల్ విభాగం అధ్యక్షుడు మరియు మండల ఉపాధ్యక్షుడు అనుదీప్ విమర్శ

**నందలూరు మేజర్‌న్యూస్ :** శుక్రవారం మండలంలో జరిగిన టిడిపి నాయకులు సభలో సింగల్ విండో అధ్యక్షుడు గా ప్రమాణ స్వీకారం చేసిన పసుపులేటి ప్రవీణ్ గత ప్రభుత్వం తనని కక్ష సాధింపు చర్యలకు పాల్పడింది అని , దానికి బదులుగా తగిన గుణపాఠం చెప్పే రోజులు వచ్చాయని అన్నాడు అని వైసిపి మండల ఉపాధ్యక్షుడు నాయన పల్లి అనుదీప్ చెపుతూ... అయ్యా.. ప్రవీణ్ నువ్వు ఏ పార్టీ నాయకుడివి అది ముందు చెప్పాల్సిన అవసరం ఉంది. నీపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎవరికి ఉంది. నీపై కేసులు పెట్టారు, నన్ను వేధించారు అని కలిబులి కబురులు కొత్తగా వచ్చిన మీ ఇన్చార్జి చెప్పు వింటాడు, ఎందుకంటే అతనికి స్థానికంగా పరిజ్ఞానం లేదు కాబట్టి, నువ్వు నీవు చేసే అక్రమ కాంట్రాక్టు లు, ఇసుక, చెరువు కబ్జాలు చేశావు అని అధికారులు కేసులు పెట్టారు. అవి రాజకీయ కక్షలు అన్నరు. 2024 ఎన్నికలో కొంతమంది వైసిపి నాయకుల తో లోపాయి కార ఒప్పందం చేసుకొని నందలూరు మండలంలో కొంతమంది టిడిపి నాయకులు పనిచేయడం వల్ల మండలంలో టిడిపి పరాజయం పాలయింది నియోజకవర్గంలో ఆరు మండలాల్లో వైసీపీకి అత్యధిక మెజార్టీ వచ్చిన మండలం గా నందలూరు మండలం నిలబడింది టిడిపి పార్టీ ఓటమికి కారణం అయినది మండల పార్టీ క్యాడర్ కాదా? ఆత్మవిమర్శ చేసుకోండి అది మండల ప్రజలు కు తెలియదా ..? ఆ ఓటమిని జీర్ణించుకోలేక కరుడు కట్టిన టిడిపి నాయకుడు సుగవాసి సుబ్రమణ్యం పార్టీని విడిపోవడం జరగలేదా..? నందలూరు మండలం పై ఇన్చార్జి కి పెద్దగా అవగాహన లేక నీకు ఆ పదవి ఇప్పించారేమో..? అని మీ పార్టీ నాయకులు గుసగుస లాడుకుంటున్నారు. గడచిన ఐదు సంవత్సరాల లో వైసిపి ప్రభుత్వం లో నీవు ఎన్ని సార్లు వైసిపి తీర్థం పుచ్చుకున్నావో మరిచావా.. ? వైసిపి నాయకుల అవినీతిని బయట పెడతాను అని చాలెంజ్ చేశావు.. ? గత ఐదు సంవత్సరాల లో నీ కాల్ డేటా ను బయట పెట్ట గలవా అని నేను అడుగుతున్నా..? నీ మాటలు వింటుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి. నీలాంటి కోవర్టులు తెలుగుదేశం పార్టీలో ఉన్నంతకాలం పార్టీ సీనియర్ నాయకులకు సముచిత స్థానం లేక సీనియర్ నాయకుల్ని టిడిపి పోగొట్టుకుంటుంది. పార్టీలో ఎవరు స్థానం ఏమిటో అని అవగాహన లేకుండా రాజకీయం చేస్తే త్వరలో జగన్మోహన్ రాజు కూడా సుగువాసి సుబ్రహ్మణ్యం గతే పడుతుంది అని మండల పార్టీ శ్రేణులు



వాపోతున్నారు . జగన్ మోహన్ రాజు జాగ్రత్త గా ఉండాలని నా తరఫున ఆయన్ని కోరుకుంటున్నా.. నువ్వు కోవర్టుగా పనిచేసే ఆస్తులు కూడ పెట్టుకున్నావు, మండలంలో టిడిపి పార్టీ బలోపేతానికి ఏ రోజైనా కృషి చేశావా ఒక రూపాయి అయినా ఖర్చు పెట్టావా నీ వ్యాపార భాగస్వాములు వైసిపి రాజకీయ నాయకులు కాదా. నేటికీ నీ వ్యాపారాల కోసం వైసిపి నాయకులతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకొని రాజకీయం చేయట్లేదా. ఈ విషయం కోసం ఎక్కడైనా చర్చకు నువ్వు సిద్ధం అయితే చెప్పు నేను రెడీ అంటూ వైసిపి నాయకుడు సవాల్ విసిరారు.

## అనుమతులు లేకుండా టవర్ నిర్మాణం



**నందలూరు మేజర్‌న్యూస్ :** నందలూరు మండలం లోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ లో గల నాగిరెడ్డి పల్లి సచివాలయం 3 వద్ద అనుమతులు లేకుండా నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణం శాశ్వతంగా నిలుపుదల చేయాలని గ్రాస్తులు డిప్యూటీ ఎంపీడీవో మాల్యాద్రి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సమన్వయ కర్త ఆదినారాయణ, అన్నమయ్య జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, జామియా మాజిద్ ట్రెజర్ , మాజీ ఎ జి పి షేక్ మొహమ్మద్ అలీ, మానవ హక్కుల జాతీయ కార్యదర్శి డాక్టర్ జుల్ఫీకర్ పాల్గొన్నారు.

## శిలాఫలకాల్లో మంత్రి ఫోటో తొలగించడం కూల్చడం దుర్మార్గం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** శిలాఫలకాల లో ఉన్న ఫోటోలను పలకాలను కుల్చినంత సులభంగా ప్రజల మనుస్సులోనుంచి చంద్రన్న రాముడన్న లపై ఉన్న ప్రేమ తుడిపి వేయలేరని దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ సొనాసి తుడిపి వేయలేరని దేవరాయ నల్ల గంగమ్మ ఆలయ చైర్మన్ కూనాసి సుబ్బరాజు యాదవ్ తెలిపారు. దేవరాయ నల్ల గంగమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన శిలాఫలకంలోని మంత్రి ఫోటోను తొలగించడం హేయమైన చర్యగా ఖండించారు. రాయచోటి జిల్లా మార్పు శాస్త్రీయంగా సీఎం పరిశీలించి చేశారన్నారు.ఆ రోజు నుంచి రాయచోటి ప్రజల ఆలోచన మేలును మంత్రివర్యులు గుర్తించి ఆవేదన చెందుతున్నారన్నారు ఇటువంటి బాధ సమయంలో ఇలాంటి కుట్టలు కుతంత్రాలు కుళ్లు రాజకీయాలు మంచివి కాదని హితబోధ చేశారు. మంత్రి చిత్ర పటం పగలకొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఆధార్ సెంటర్‌లు సద్వినియోగం చేసుకోండి

నందలూరు మేజర్‌న్యూస్ : మండలంలోని జనవరి 5 వ తేదీ నుండి 9 వ తేదీ వరకు నందలూరు, ఎర్ర చెరువు పల్లి, పాటూరు గ్రామ పంచాయతీ లలో ప్రజలకు అందుబాటు లో ఉంటుందని ఒక ప్రకటనలో ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఆధార్ కార్డు లలో ఏవైనా మార్పులు, చేర్పులు ఉంటే ఈ సెంటర్ లకు వెళ్లి కార్డు సారి చేసుకోవచ్చు అని అన్నారు. నందలూరు 1 సచివాలయం నెంబర్ 9014885821 ను ఎర్ర చెరువు పల్లి సచివాలయం 78010 21066 ను, పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9071082980 లను సంప్రదించగలరు అని తెలిపారు.

## సావిత్రి బాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలి




**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మహిళలు సావిత్రి బాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని విఆర్ఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు పేర్కొన్నారు.పట్టణంలోని స్థానిక బేబీ వెల్కం నందు శనివారం సావిత్రి బాయి పూలే 195వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పొదల నరసింహులు మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే నేటి మహిళ విద్యకు స్ఫూర్తిదాయకమన్నారు.మహిళలకు విద్యారంగం,అన్ని రంగాలలో సమాన హక్కులు అవకాశాలు కల్పించాలని సావిత్రిబాయి పూలే ఎన్నో పోరాటాలు చేశారని గుర్తుచేశారు.భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని,ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని వెల్లడించారు.ఇందులో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ వికలాంగుల అధ్యక్షులు మౌలాలి,బొగ్గిటి కృష్ణమూర్తి,బీసీ మహిళ నాయకురాలు శ్రీదేవి,వినుతమ్మ,ప్రభావతమ్మ,విష్ణు చైతన్య,ఉలసల మంజునాథ్,మల్లేష్ నాయక్,ఏఐటీయూసీ కృష్ణమూర్తి,కలిచెర్ల నరసింహులు,రెడ్డిశేఖర్,పురు షోత్తం,బీసీ నాయకుడు ఆనంద,బీసీ నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలో ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన శుక్రవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల, జూనియర్ కళాశాలకు చెందిన ఉపాధ్యాయినులను సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని పురుష ఉపాధ్యాయులతో కలిసిఆయన ఘనంగా సన్మానించారు. గ్లోరీ కిరణ్ ఉజాల, విజయ కుమారి, గౌరి, జ్యోతి ప్రియ, గీత, ఆర్.వి. రమణమ్మ, గాయత్రీ దేవి, సుమలత, అరుణ జ్యోతి, నాగలక్ష్మి లను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకటసుబ్బయ్య, జీ.వి. ప్రసాదరావు, మస్తాన్, రాజేంద్ర, గొంటుముక్కల వెంకటరమణ, సురేష్, సంపత్ పవన్ కుమార్, షాకీర్ హుస్సేన్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## జలపాతాన్ని తలపిస్తున్న లక్ష్మీ నగర్ ఒంటెల సిద్దయ్య వీధి



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం స్థానిక లక్ష్మీ నగర్ లో రోడ్డుపై జలపాతాన్ని తలపిస్తున్నది వివరాలకు వెళ్తే ప్రతి ఇంటి నుంచి వచ్చే బాత్రూం నీరు, మరియు వేస్ట్ నీళ్లు రోడ్డు మీదకు రావడం వల్ల ఇక్కడ అంటు వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని అంతేకాకుండా ఇక్కడ బాడుగ కు తీసుకొని వ్యాపారాలు చేస్తున్న వ్యాపారస్తులు తీవ్రంగా ఖండించారు అంతేకాకుండా పాదాచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎవరికైనా ఏమైనా జరిగినా పూర్తి బాధ్యత గ్రామపంచాయతీదే బాధ్యత అని అక్కడున్న ఇంటి యజమానులు షాప్ యజమానులు చెప్పారు.

## మిట్స్ ఎంబీఏ విద్యార్థుల తల్లిదండ్రులు,అధ్యాపకుల ఆత్మీయ సమావేశం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఎం.బి.ఏ) విభాగం వారు శనివారం ఎం.బి.ఏ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు మరియు యూనివర్సిటీ అధ్యాపకుల ఆత్మీయ సమావేశ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్-అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శ్రీమంత బసు,డీన్-స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ భాను శ్రీ రెడ్డిల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ నందు విద్యార్థులకు క్రమశిక్షణ,డ్రెస్సింగ్,కమ్యూనికేషన్ స్కిల్స్,ఫారిన్ లాంగ్వేజ్ తదితర అంశాలపైన ప్రతి రోజు శిక్షణ తరగతులు అందిస్తున్నామని,అధ్యాపకులు విద్యార్థుల పట్ల కొన్నిసార్లు కఠినంగా వ్యవహరించడం కూడా వారు ఉన్నత స్థాయిలో ఉండాలనే విషయాన్ని తల్లితండ్రులు అర్థం చేసుకోవాలన్నారు.యూనివర్సిటీ నందు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడానికి వారంలో 3రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని,దీని వలన వారికి ఉద్యోగ అవకాశల కోసం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు.అదేవిదంగా మీ పిల్లలు ఎలా చదువుతున్నారని,వారి హాజరు శాతం,వారికి యూనివర్సిటీ నందు కలిపిస్తున్న మౌళిక సదుపాయాలు గురించి మీకు తెలిచేయడం కోసమే ఈ ఆత్మీయ



సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ప్రిన్సిపాల్ పి.రామనాథన్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దడంలో మా బాధ్యత ఎంత ఉందో తల్లి,తండ్రులకు అంతే బాధ్యత ఉందని,యూనివర్సిటీలో చదువు పూర్తి అయిన ప్రతి విద్యార్థి కూడా ఏదో ఒక ఉద్యోగంతో బయటకు వెళ్ళాలనే మంచి ఉదేశ్యంతో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని,దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.బి.ఏ డీన్ స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ డాక్టర్ భాను శ్రీ రెడ్డి,కో-ఆర్డినేటర్స్ డాక్టర్ గీత దేవి,డాక్టర్ జ్ఞాన ప్రసూన,అధ్యాపకులు మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్త జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు సహకారం

### ఏపీఐఐసి డైరెక్టర్ డాక్టర్ మఫోర్స్ మహేష్ స్పష్టం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య మదనపల్లి జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేసి "వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రన్యూర్ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని డాక్టర్ మైఫోర్స్ మహేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం అని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేతను తయారు చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ఏపీఐఐసి అన్నివిధాల సహకరిస్తుందని,మా అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి కుటుంబంలో నుంచి ఒక పారిశ్రామికవేత్త ఎదిగేవిధంగా కృషి చేస్తోందన్నారు.మదనపల్లి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో త్వరలో అవగాహన సదస్సులు నిర్వహించి మరింత మంది పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చే ఇన్సెంటివ్స్ సబ్సిడీలు మరియు ఇండస్ట్రియల్ ల్యాండ్స్ స్కీంలని సద్వినియోగం చేసుకుని ప్రజలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు.తద్వారా సాఫ్ట్వేర్ కంపెనీలు,టమోటో పల్ప్ ఇండస్ట్రీస్,చింతపండు పల్ప్ ఇండస్ట్రీ మరియు చేనేత రంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి మదనపల్లి జిల్లాను ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు మదనపల్లి జిల్లాలోని మంత్రి మరియు స్థానిక ఎమ్మెల్యే సహాయ,సహకారాలతో మన జిల్లాలోని ప్రతి పారిశ్రామిక వాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించి త్వరలోనే మదనపల్లి,తంబళ్లపల్లి,పుంగనూరు, నియోజకవర్గంలో కొత్త ఎంఎస్ఎంఈ పార్కులు కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.

## సనాతన హిందూ ధర్మాన్ని అనుసరిస్తున్న హిందువులందరికి ఆహ్వానం

రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ : హిందూ సమ్మేళనం రైల్వేకోడూరు ఉప మండలంహిందూ బంధువులారా!భారతదేశము వేద భూమి, కర్మ భూమి, పుణ్య భూమి మరియు పవిత్ర భూమి. "సర్వేభవంతుసుఖీన" అనగా సృష్టిలో ఉన్న అన్ని జీవరాశులు సుఖంగా ఉండాలని ప్రార్థన చేసేది హిందువే. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి 100 సంవలు పూర్తి అయిన సందర్భముగా హిందూ సమ్మేళనం వైభవముగా నిర్వహించాలని హిందూ సమ్మేళన సమితి నిర్ణయించడమైనది. కులం ఇంటి వరకే పరిమితం. గడప దాటితే మనమంతా హిందువులం అనే భావన నిర్మాణం చేయడం, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం ఈ సమ్మేళన ఉద్దేశం. దీనికి మిమ్ములను కుటుంబ సమేతముగా




విచ్చేయాలని సాదరంగా ఆహ్వానిస్తున్నాము.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా కోడూరు లబ్ధిదారికి ఆర్థిక సహాయం అందజేత



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు కి చెందిన సయ్యద్ సాహిద్ కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.35,541/- విలువైన చెక్కును వారి నివాసం వద్ద లిప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు.అరవ శ్రీధర్ మాట్లాడుతూ ,"ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా కూటమి ప్రభుత్వం వారికి అండగా నిలుస్తుంది. అర్హులైన ప్రతి కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా నిరంతరం చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూతీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపశమనాన్ని ఇస్తోంది. అవసరంలో ఉన్నవారికి ప్రభుత్వ సహాయం చేరేలా నిరంతరం ప్రయత్నిస్తాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నిత్యపూజ కోన ఆలయ తలనీలాల వేలం పాట వాయిదా



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సరైన వేలం పాట రానందున నిత్యపూజ కోన ఆలయ తలనీలాల వేలం పాటను వాయిదా వేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ జనార్థన్, నిత్యపూజ కోన ఆలయ ఛైర్మెన్ రాజేంద్ర ప్రసాద్, ఆలయ ఇంచార్జి ఈఓ శ్రీధర్ లు తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం రంగనాథస్వామి ఆలయంలో నిత్యపూజ కొనలో మూడు రోజుల పాటు జరిగే మహా శివరాత్రి పర్వదినాలకు సంబందించిన వేలం పాటను శనివారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ వేలం పాటలో ప్రొద్దుటూరు, బి. మఠం, గుంతకల్, సిద్దవటం, చక్రాయిపేట, కాన గూడూరు లకు చెందిన 9 మంది పాటదారులు ఒక్కొక్కరు రూ. 1 లక్ష దారావత్తును చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. వేలం పాట రూ. 3 లక్షల వద్ద ఆగిపోయింది. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు మాట్లాడుతూ నిత్యపూజయ్య స్వామి మహా శివరాత్రి పర్వదినాలకు సంబందించి తలనీలాలు గత ఏడాది రూ. 5.51 లక్షలు పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ జంగిటి రాజేంద్ర ప్రసాద్ యాదవ్, దేవాదాయ శాఖ సిబ్బంది చంద్ర, పాటదారులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట లోని కోనరాజుపల్లిలో బయటపడ్డ పురాతన విగ్రహాలు



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్;** ఒంటిమిట్ట మండలంలోని కోనరాజుపల్లి హరిజనవాడ సమీపంలో పురాతన విగ్రహాలు బయటపడ్డాయి. వివరాల్లోకి వెళితే హరిజనవాడలోని బాలిపోగు హరికృష్ణ అనే బాలుడు 2 నెలల నుంచి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కలలో కనిపించి నన్ను బయటకి తీయమని తనకు చెబుతున్నాడని హరికృష్ణ తండ్రి కదిరయ్య చెప్పాడు. ఆ కలలో ప్రకారం శనివారం హరిజనవాడకు సమీపంలో హరికృష్ణ చూపిన చోట తవ్వి చూడగా, పురాతన లక్ష్మీనరసింహస్వామి, పంచముఖ ఆంజనేయస్వామి, లక్ష్మీదేవి పంచలోహ విగ్రహాలు బయటపడ్డాయి. ఇది చూడటానికి సమీప గ్రామంలోని ప్రజలు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకుంటున్నారు.

## వైఎస్ఆర్ సీపీ మద్దతుదారులపై దాడులు ఆటవిక పాలనకు నిదర్శనం

### వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక వైఎస్ఆర్ సీపీకి మద్దతుగా నిలుస్తున్న వారిపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత దుర్మార్గమైన చర్య అని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇటువంటి ఘటనలు నియోజకవర్గంలో ఆటవిక రాజ్యాన్ని తలపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. మట్కా, గంజాయి బ్యాచ్‌లు, ముసుగు దొంగలు సిగ్గు విడిచి బడుగు, బలహీన వర్గాలు, పేద ప్రజలపై దాడులకు పాల్పడటం అత్యంత సిగ్గుచేటు చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రామాపురం మండలం చిట్లూరు గ్రామం చెరువు ముందరపల్లెకు చెందిన రామచంద్రపై కర్కశంగా, నిర్దాక్షిణ్యంగా దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.ఈ దాడులకు పాల్పడిన వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాయచోటి ప్రాంత అభివృద్ధి కోసం, జిల్లా కేంద్రం తరలిపోయిందని బాధతో సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టిన వారిపై హత్యాయత్నాలు చేయడం ఎందుకు? సాధారణ కార్యకర్తలపై దాడులు చేయడం ఏ రకమైన రాజకీయమని ప్రశ్నించారు.నాపైన దాడి చేస్తారో, హత్య చేస్తారో రండి. అంతేగానీ మా కార్యకర్తలపై, ప్రజాసంఘాలపై దాడులు చేయడం పిరికిపంద చర్య అన్నారు. ముసుగులు వేసుకున్నా, తీసేసుకున్నా రావచ్చు. కానీ ఇలాంటి చిల్లర దాడులు ప్రజాస్వామ్యంలో సహించబోవు అని హెచ్చరించారు.ఇలాంటి ఘటనలు పెరుగడానికి పోలీసు వ్యవస్థ గట్టిగా వ్యవహరించక పోవడమే ప్రధాన కారణం అని ఆరోపించారు. చూసీ చూడనట్లు వ్యవహరించే ధోరణి వల్లనే అక్రమాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అధికార పార్టీకి నిజమైన చిత్తశుద్ధి ఉంటే ప్రజలు ఎదుర్కొంటున్న మనోవేదనకు తోడుగా నిలవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో తప్పు జరిగినప్పుడు ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, మీడియాను బెదిరిస్తూ దాడులకు పాల్పడిన వారి మనుగడే లేకుండా పోయిందన్నారు. సంబేపల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు ప్రతాప్ రెడ్డి సహా పార్టీ అనుచరులను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించడం అనుచితమని అన్నారు. అక్రమాలు, అన్యాయాలు, బెదిరింపులు, దౌర్జన్యాలు, దాడులకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టకపోతే దానికి పోలీసులే బాధ్యత వహించాల్సిఉంటుందని శ్రీకాంత్ రెడ్డి తేల్చి చెప్పారు.

## బాస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




బి.కొత్తకోట,మేజర్‌న్యూస్: బి.కొత్తకోట నగర పంచాయితీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సావిత్రి బాయి పూలే 195 జయంతిని (భారతీయ అంబేద్కర్ సేన) బాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రెండు వందల ఏళ్ల క్రితం విద్యావిప్లవ క్రాంతి సావిత్రిబాయి పూలే వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణమని,కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అర్ధాంగి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగువర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు మూఢనమ్మకాలను నిర్మూలన,రూపుమాపటం,వితంతు పునర్వివాహం కోసం శ్రమించారన్నారు.సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయురాలను స్మరించుకుంటూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,మహిళా ఉపాధ్యాయులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ నాయక్,లెక్చరర్లు నాగ రత్నమ్మ,అనూష,రఘునాథ్,బి.కొత్తకోట మండల ఎన్.ఎస్.ఎస్ కో-ఆర్డినేటర్ శేషాద్రి,బాస్ నాయకులు సింగన్న,సచిన్,వెంకటేష్,మాధవ,గంగరాజ్ ,సిపిఐ నాయకులు మనోహర్ రెడ్డి,కర్ణాటక డీఎస్ఎస్ నాయకులు తిప్పన్న,ఎంఆర్పీఎస్ చంద్ర,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన...ఎండిన చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం



**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎండిన చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం నేటి సూర్య పత్రికలో శనివారం వచ్చిన కథనానికి అధికారులు ఎండిపోయిన చెట్లను జెసిబి సహాయంతో ఎటికేలకు తొలగించారు.

## బీవైఎస్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే సన్మాన సభ

## జ్ఞానాంభిక మహిళా అధ్యాపకులకు ఘన సన్మానం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని స్థానిక జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు,సామాజిక విప్లవకారిణి మాతా సావిత్రీభాయి పూలే 195వ జయంతి వేడుకలను బహుజన యువసేన (బీవైఎస్) ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా సావిత్రీబాయి పూలే సన్మానసభ పేరుతో కళాశాలలోని మహిళా అధ్యాపకులకు ప్రత్యేక గౌరవ సత్కారం జరిగింది.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడుతూ కళాశాలలోని మహిళా లెక్చరర్లను బహుజన యువసేన ప్రతినిధులు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అనంతరం విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేసి పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారు.అనేక అవమానాలను,అడ్డంకులను ఎదుర్కొని మహిళా విద్య కోసం పునాదులు వేసిన ధీరవనిత సావిత్రీబాయి పూలే అని కొనియాడారు.అణగారిన వర్గాల చదువు కోసం ఆమె పడిన తపన నేటి తరానికి ఆదర్శమన్నారు.ఆమె లేకపోతే నేడు మహిళలు ఈ స్థాయిలో విద్యావంతులు అయ్యేవారు కాదన్నారు.పూలే దంపతుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే మనం వారికిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మదనపల్లె జిల్లాగా ప్రకటించకపోతే పోరాటం కొనసాగిస్తాం

### మదనపల్లె ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న కూటమి సర్కార్ బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ కుమార్,సిపిఐ నాయకులు కృష్ణప్ప డిమాండ్



మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ : మదనపల్లె ప్రజల ఆకాంక్ష మదనపల్లె జిల్లా అని,మదనపల్లె జిల్లాగా పేరు ప్రకటించాలని శనివారం బి.ఎస్.పి,సిపిఐ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ పోరు నిర్వహించారు.ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ కుమార్,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మదనపల్లికి ప్రాంతానికి,అటు రాజంపేట ప్రాంతానికి అన్యాయం చేశారని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీను తుంగలో తొక్కారని ఆరోపించారు.మదనపల్లె ప్రజలకు మదనపల్లె జిల్లాగా ప్రకటిస్తామని హామీ ఇచ్చి,కేవలం జిల్లా కేంద్రంగా చేశారని,రేపు ప్రభుత్వం మారితే మదనపల్లి జిల్లా కేంద్రం వేరొక చోటకి మార్చే ప్రమాదం ఉందన్నారు.అన్నమయ్య చరిత్రను మేము గౌరవిస్తామని,అన్నమయ్య పేరును ఏమాత్రం సంబంధంలేని ప్రాంతానికి అన్నమయ్య పేరు పెట్టడం సబబుగా లేదన్నారు.మదనపల్లెకు ఒక ప్రత్యేక చరిత్ర ఉందని,ఈ ప్రాంత ప్రజలందరూ మదనపల్లె జిల్లా కోరుకుంటున్నారని,ప్రజల ఆకాంక్షను,అభిప్రాయాలను గౌరవించాలని ప్రజల అభిప్రాయం మేరకు మదనపల్లె జిల్లాగా ప్రకటించాలన్నారు.మదనపల్లె ను జిల్లాగా ప్రకటించాలని ప్రజల గొంతుక వినిపించడానికి ఒక కార్యక్రమానికి పిలుపునిస్తే,కూటమి ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ ఉద్యమాన్ని ఆపే ప్రయత్నం చేస్తున్నారని,ఇది ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని,పోలీస్ నిర్బంధాలతో పోలీస్ ఆక్షలతో ఉద్యమాలను ఆపలేరని,ప్రజల అభిప్రాయం మేరకు మదనపల్లె జిల్లా ఉద్యమం కొనసాగుతుందని,ప్రభుత్వం మదనపల్లెను జిల్లాగా ప్రకటించేంతవరకు కలిసి వచ్చే రాజకీయ పార్టీలు,ప్రజాసంఘాలను కలుపుకొని పెద్దఎత్తున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవ్గ కార్యదర్శి మురళి, పట్టణ కార్యదర్శి మాధవ్,బీఎస్పీ నాయకులు, బాలాజీ, శ్రీనాథ్, ప్రశాంత్, మహేష్, లక్ష్మీపతి, అనిల్, సంధ్య, కన్న, శశి తదితరులు పాల్గొన్నారు.

## పుల్లంపేటలో ఘనంగా సావిత్రి బాయి ఫూలే జయంతి



**పుల్లంపేట, మేజర్న్యూస్ :** పుల్లంపేట మండలంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పుల్లంపేట శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.కార్యక్రమంలో ముందుగా సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి ఎంపీడీఓ జయశ్రీ, మండల విద్యాధికారి (ఎంఈఓ) చక్రధర్ రాజు, నాగ తిరుమలరావు పూలమాలలు అర్పించారు. ఎంఈఓ చక్రధర్ రాజు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ప్రధాన అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ జయశ్రీ మాట్లాడుతూ, సావిత్రిబాయి ఫూలే ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, బాలికల విద్య కోసం, సమాజంలోని మూఢాచారాల వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయురాలు అని వారే మా మార్గ నిర్దేశికురాలని వారి చూపున దారిలోనే మేమంతా నడుస్తున్నమ్ అని కొనియాడారు.అధ్యక్షుడు చక్రధర్ రాజు మాట్లాడుతూ సత్యశోధక్ సమాజ్ ద్వారా సామాజిక మార్పు కోసం ఫూలే దంపతులు చేసిన కృషిని స్మరించుకున్నారు. నాగ తిరుమలరావు ఆమె ప్లేగు రోగుల సేవ, విద్య వ్యాప్తికి చేసిన అమూల్యమైన కృషిని గుర్తుచేసారు.ఈ సందర్భంగా, మండలంలోని ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సత్కరించి వారి సేవలను గౌరవించారు.శ్రీమతి హైమావతి వారికి మెమెంటోలు ప్రదానం చేశారు.కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్, కార్యదర్శి వి. సిద్దయ్య, ఆర్థిక కార్యదర్శి శివరాం ప్రసాద్, రాష్ట్ర నాయకులు నరేంద్రనాథ్, రాష్ట్ర మహిళా నాయకులు జి.పి. హైమావతి పుల్లంపేట మండల మహిళా అధ్యాపకులు మొదలగువారు పాల్గొన్నారు

## సావిత్రి బాయి ఫూలేకు ఘన నివాళి : ఎస్సై సుస్మిత



**వీరబల్లి: మేజర్న్యూస్ :** వీరబల్లి మండలంలోని మట్లి పెద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత హైస్కూల్ నందు శనివారం సావిత్రిబాయిఫూలే జయంతి వేడుకలను హెడ్ మాస్టర్ వల్లూరు జయన్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మొదటగా ఫూలే చిత్రపటానికి ఎస్సై సుస్మిత, వీఆర్డీఎస్ సురేంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.ఆధునిక సమాజాన్ని రూపొందించుటకు అహర్నిశలు కృషి చేసిన యోధురాలు సావిత్రిబాయి ఫూలే అని ఆనాటి సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను, దురాచారాలను,బాల్య వివాహాలను, శిశు హత్యలను,వితంతువులను ఎదిరించి ఆనాడే నూతన స్వేచ్ఛా సమాజానికి బాటలు వేసిన గొప్ప వీరవనిత దార్శనికురాలు సావిత్రిబాయి ఫూలే అని కొనియాడారు. విద్యార్థులందరూ మంచి వ్యక్తులను ఇలాంటి ఆదర్శనీయులను మార్గదర్శకంగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని మన లక్ష్యాన్ని పక్కదారి పట్టించే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు విద్యార్థులకు సూచించారు. వీఆర్డీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ నేడు బాలికలు మహిళలు అనుభవిస్తున్నటువంటి సౌకర్యాలకు మూలం చదువుల తల్లి సావిత్రిబాయి ఫూలేనని ఆనాడు తాను ఎన్నో అవమానాలు అడ్డంకులను దాటుకుని నేటి సమాజానికి దారి దీపం చూపారని వారు గుర్తు చేశారు. ప్రధానోపాధ్యాయులు వల్లూరు జయన్న మాట్లాడుతూ సాంప్రదాయపు సమాజపు ఉక్కు సంకెళ్ళను తన సంకల్పంతో తొలగించి నూతన ప్రగతిశీల సమాజానికి బాటలు వేశారని ప్రశంసించారు. బహుజన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పల్లం రామచంద్ర మాట్లాడుతూ మహనీయులు మార్గదర్శకులు సమాజానికి కొత్త బాటలు వేసినటువంటి వ్యక్తుల యొక్క జయంతులను వర్ధంతులను మనం క్రమం తప్పకుండా జరుపుకొని వారి బాటలో వారి ఆదర్శాలను కొనసాగిస్తూ కొనసాగాలని విద్యార్థులకు సూచించారు. చదువుల తల్లి సావిత్రిబాయి ఫూలే జయంతులను ఘనంగా నిర్వహించడానికి జిల్లా వ్యాప్తంగా 100 సావిత్రిబాయి ఫూలే చిత్రపటాలను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. సకాలంలో వాటిని పంపిణీ చేయుటకు సహకరించిన అన్నమయ్య జిల్లా బహుజన టీచర్స్ అసోసియేషన్ కమిటీకి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం సావిత్రిబాయి ఫూలే జన్మదినాన్ని పురస్కరించుకొని వీఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు ఆటల పోటీలు నిర్వహించి సురేంద్రారెడ్డి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోలైవ్ అడ్వైజరీ సంస్థలో విశ్వం ఎంబీఏ విద్యార్థులకు ఉద్యోగాలు

### అభినందించిన కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి




**కురబలకోట,మేజర్న్యూస్ :** కురబలకోట మండలం,అంగళ్ళు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఎంబీఏ రెండవ సంవత్సరం చదువుతున్న 6 మంది విద్యార్థులకు కోలైవ్ సంస్థ నందు కస్టమర్ ఎక్స్పీరియన్స్ మేనేజర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.కోలైవ్ సంస్థ టెక్నాలజీ ఆధారితంగా పనిచేసే,పూర్తిగా నిర్వహించబడే రెడీ-టు-మూవ్ ఇళ్ల నెట్‌వర్క్.ఇవి ఐటీ పార్కులు మరియు వ్యాపార కేంద్రాలకు సమీపంలో సౌకర్యవంతమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయబడ్డాయి.కోలైవ్ ఇళ్లు ఫ్యాషన్‌కు అనుగుణంగా ఆధునికంగా రూపకల్పన చేయబడినవిగా ఉండి,అన్ని ఆధునిక టెక్నాలజీ ఆధారిత భద్రతా సౌకర్యాలతో సజ్జీకరించబడ్డాయి.ప్రతి ఇల్లు పూర్తిగా సర్వీస్ చేయబడుతూ ప్రొఫెషనల్‌గా నిర్వహించబడుతుంది.అలాగే ఆధునిక జీవనశైలికి అనుగుణంగా సౌకర్యవంతమైన,అందుబాటులో ఉండే మరియు అనువైన ఎంపికలను అందిస్తుందన్నారు.కోలైవ్ హోమ్స్ ప్రధానంగా ఒంటరి ఉద్యోగులు మరియు యువ దంపతులను లక్ష్యంగా చేసుకుని రూపొందించబడ్డాయి.ఒకే ఆలోచనా విధానం కలిగిన మిల్లీనియల్స్‌తో కలిసి సామాజిక సముదాయంలో నివసించాలని ఆశించే వారికి ఇవి అనుకూలంగా ఉంటాయి.ప్రస్తుతం కోలైవ్ ప్రాపర్టీలు బెంగళూరు,చెన్నై,హైదరాబాద్ నగరాల్లో అందుబాటులో ఉండగా త్వరలో పుణెలో కూడా కార్యకలాపాలను ప్రారంభించనుంది.ఈ సంస్థ నందు 6 మంది విద్యార్థులకు రూ.4.2 లక్షల వార్షిక వేతనం లభిస్తుందన్నారు.విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు రెండవ సంవత్సరం ఎంబీఏ చదువుతున్న ఆకాశ్,అశ్విని,రాజేశ్వరి,నాగశ్రీ,శ్రీవాణి మరియు గౌతమి ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి తెలిపారు.ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.

## వివేకానంద ఆశ్రమంలో అన్నదానం



**కలసపాడు మేజర్న్యూస్ :** ఓబులాపురం గ్రామ సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమంలోని అవ్వతాతలకు శనివారం తెలుగు దేశం పార్టీ బద్వేలు ఇన్ ఛార్జ్ కె. రితీష్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కలసపాడు మండలం లింగ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన జి వినోద్ కుమార్ రెడ్డి రితేష్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి యువసేన అధ్యక్షుడు గోడి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రితేష్ రెడ్డి మీద అభిమానంతో అనాథలకు, పేదలకు సహాయం చేయాలనే యువసేన ఏర్పాటు చేశామన్నారు. పుట్టినరోజులు, పెళ్ళి రోజులు నాడు దుబారా ఖర్చులు చేయకుండా అభాగ్యులకు అన్నం పెట్టడం చాలా సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు వెంగరాయుడు, సుధాకర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గుడిపాడులో పాస్ పుస్తకాల పంపిణీ

### తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్న్యూస్ :** రీ సర్వే పూర్తయిన రైతులకు ప్రభుత్వ రాజ ముద్రతో కొత్త పట్టాదారు పుస్తకాల పంపిణీకార్యక్రమం మండల తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలోని సచివాలయం లోశనివారం ఏర్పాటు చేశారు. నెలటూరు,చల్లభసాయపల్లె, అన్నపు శాస్త్రి పల్లె, రామచంద్రాపురం రెవెన్యూ గ్రామాలకు సంబందించి రాజ ముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రావడం జరిగింది. రీ సర్వే మొదటి దశ పూర్తయిన గ్రామాల్లో రైతులకు పాత పట్టాదారు పాసుపుస్తకాలను తీసుకొని నూతన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతు రైతులు తమ భూములకు సంబంధించిన శాశ్వత రికార్డును పొందేందుకు ఈ గ్రామసభలు ఒక మంచి వేదిక అని అన్నారు. భవిష్యత్తులో భూ తగాదాలకు ఆస్కారం ఉండదని తెలిపారు. రైతులకు భవిష్యత్తులో ఇబ్బందులు ఉండవని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్,ఇన్స్పెక్టర్ జాన్సన్ , సచివాలయ సిబ్బంది లతోపాటు, గ్రామాల్లోని నాయకులు రైతులు పాల్గొన్నారు.

# సమాజ దార్శనికురాలు సావిత్రిబాయి పూలే

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** భారత సామాజిక చరిత్రలో పితృ స్వామిక అంధకారాన్ని చీల్చి, అణగారిన వర్గాలకు విద్యా దీపం వెలిగించిన తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి దార్శనికురాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో బద్వేల్ లోని స్థానిక సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాదన విజయకుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, స్త్రీ విద్య, సామాజిక సంస్కరణకు అంకితమైన ఉద్యమకారిణిగా గుర్తింపు పొందారన్నారు. బాల్య వివాహానికి గురైన సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో విద్యనభ్యసించి, అనంతరం 1848వ సంవత్సరంలో జ్యోతిరావు పూలే సహకారంతో పూణేలో మొదటి మహిళా పాఠశాలను స్థాపించి కుల మతాలకు అతీతంగా స్త్రీలకు విద్యనందించారన్నారు. బాల్య వివాహాలకు, వితంతు వివక్షకు వ్యతిరేకంగా మహిళా సేవా మండలి స్థాపించి పోరాడటమే కాకుండా, సత్యశోధక సమాజంలో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి కులాంతర వివాహాలు, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారన్నారు. అనాధ బాలలు, స్త్రీల కొరకు ఆశ్రమాలను నడిపి బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమించారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి పూలే జయంతి, వర్ధంతిల సందర్భంగా సభలు, సమావేశాలు, వేడుకలు నిర్వహిస్తున్నారే తప్ప ఆమె ఆశయ సాధనకై కృషి చేయడం లేదన్నారు. దేశంలో విద్య, సమానత్వం, దళిత-బహుజనుల హక్కులు, మహిళా విముక్తి వంటి హక్కుల సాధనలో పాలకులు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆరోపించారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం విద్యావేత్తలు, మహిళా సంఘాలు, అభ్యుదయవాదులు కృషి చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.సుధాకర్, బద్వేల్ మండల అధ్యక్షులు ఎస్.దేవానందం, సహాధ్యక్షుడు వై.రామయ్య, ట్రెజరర్ ఎ.లాజరయ్య, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.మస్తాన్ వలి, ఎం.రామచంద్రయ్య, బద్వేలు మండల కార్యదర్శి సి.హెచ్.సాగర్, నాయకులు పి.ఆర్థర్, జి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధవృద్ధులకు అల్పాహారం ఏర్పాటు

### వార్డు సభ్యుడు షేక్ ఉమర్



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమం వృధ్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. శనివారం వైఎస్ఆర్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి తనయుడు తుషార్ నాగిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వార్డు సభ్యుడు షేక్ ఉమర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కేక్ కట్ చేసి వృధ్ధులకు పంచిపెట్టారు. అనంతరం ఉమర్ మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు ఎస్వీ సతీష్ రెడ్డి తనయుడైన తుషార్ నాగిరెడ్డి జన్మదిన వేడుకలను అనాధ వృద్దుల మధ్య నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. మరిన్ని ఇలాంటి వేడుకలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు షేక్ ఖాసీం, కార్యకర్తలు అహ్మద్, రఫీ, బాబీ, ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

### ప్రిన్సిపాల్ నాగేంద్ర



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించినట్లు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర అన్నారు. శనివారం ఆ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మిదేవి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త, కవి, రచయిత్రి అని కొనియాడారు. ఆమె మహిళా విద్య కోసం నిరంతరం కృషి చేశారన్నారు. అనంతరం డా.నాగలక్ష్మిదేవి మాట్లాడుతూ కుల మత బేధాలు లేకుండా అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యకు పోరాటం చేశారన్నారు. 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి పాఠశాలని ఆమె ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మాధవరావు, షఫివుద్దీన్, పిడి తేజేంద్ర, విధ్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో పోగొట్టుకున్న బ్యాగును బాధితులకు అప్పచెప్పిన పోలీసులు



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప నగరం చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఓ మహిళ ఆటోలో పోగొట్టుకున్న హ్యాండ్ బ్యాగ్ ను బాధితులకు అప్పజెప్పడం జరిగిందని చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ సిఐ ఓబులేసు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కడప నగరం ప్రకాష్ నగర్ కు చెందిన కొమ్మునూరి మానస అనే మహిళ శుక్రవారం బద్వేల్ నుండి కడపకు వచ్చి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో తీసుకొని ప్రకాష్ నగర్ లోని ఇంటి వద్ద దిగేటప్పుడు హ్యాండ్ బ్యాగ్ మర్చిపోయిందని ఆ తర్వాత ఆమె గమనించి చిన్న చౌక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందన్నారు. వెంటనే సి.సి కెమెరాల సాయంతో ఆటోను గుర్తించి ఆటో డ్రైవర్ ను స్టేషన్ కు పిలిపించి ఆటోలో పరిశీలించగా సీటు వెనక వైపు భాగంలో పడి ఉందని గమనించి ఆ హ్యాండ్ బ్యాగ్ ను తీసుకుని బాధితురాలికి అప్పచెప్పమన్నారు.. అందులో నాలుగు లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి, ఆభరణాలు ఉన్నాయని తెలిపారు. హ్యాండ్ బ్యాగ్ అందుకున్న మహిళ సి.ఐ ఓబులేసు, సబ్ ఇన్స్పెక్టర్లు రాజరాజేశ్వర రెడ్డి, రవికుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆటోడ్రైవర్ ఖాజా మొయిద్దీన్ ను ప్రశంసించి, 500 రూపాయలు ప్రోత్సాహకం సిఐ ఓబులేసు అందచేశారు.

## వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, జెడ్పీటీసీ సభ్యుడు...భోగతి విజయ ప్రతాప్ రెడ్డి పై టి.డి.పి రౌడీ మూకల హత్యాప్రయత్నం నీచం

### వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ధ్వజం



ఖాజీపేట మేజర్ న్యూస్ అనంతపురం జిల్లా, శింగనమల నియోజకవర్గం, యల్లనూరు మండలం, వెన్నపూసపల్లికి చెందిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి విజయప్రతాప్ రెడ్డిపై టి.డి.పి రౌడీ మూకలు ముందస్తు వ్యూహంలో భాగంగా హత్యాప్రయత్నం చేయడం నీచ రాజకీయానికి పరాకాష్ట అని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టులోని ఆయన స్వగృహంలో శనివారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ తనకు చాలా ఏళ్ళుగా భోగతి కుటుంబంతో సన్నిహిత సంబంధాలున్నాయని, తాను ఫోన్ ద్వారా ప్రతాప్ రెడ్డి తండ్రి వైఎస్ఆర్ సీపీ ఎస్ఇసీ సభ్యుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భోగతి నారాయణరెడ్డితో మాట్లాడి జరిగిన విషయాలను... ప్రతాపరెడ్డి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నానన్నారు.ప్రతాపరెడ్డి టి.డి.పి అడ్డగోలు ఇసుక త్రవ్వకాలపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారని, అక్కసుతో కక్షను మనసులో పెట్టుకుని హత్యాప్రయత్నానికి శ్రీకారం చుట్టారన్నారు. బుధవారం ప్రతాపరెడ్డి తన స్వగ్రామం వెన్నపూసపల్లిలో విందు ఏర్పాటు చేస్తే, ఆ విందుకు టి.డి.పి కార్యకర్త కుమ్మనమల శరత్ కూడా హాజరైనారన్నారు. దానిపై టి.డి.పి శ్రేణులు శరత్ దాడి చేసి కొట్టారన్నారు. అయినప్పటికీ ప్రతాపరెడ్డి గానీ, వైఎస్ఆర్ సీపీ శ్రేణులు కానీ రెచ్చిపోకుండా, ఘర్షణ వైఖరి అవలంబించకుండా ఎస్ఐ రామాంజనేయరెడ్డికి సమాచారం ఇచ్చారని, పోలీసుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో శాంతియుతంగా నిరసనకు దిగారని ఆయన వివరించారు. ఇలాంటి పరిస్థితులలో టి.డి.పి వర్గీయులు ఇంకొందరు చేయి జారుతారని భావించి, భోగతి కుటుంబ ప్రజాబలాన్ని తట్టుకోలేక ప్రతాపరెడ్డిని అడ్డు తొలగించుకునేందుకు హత్యాప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. పోలీసుల ఎదుటే టి.డి.పి వర్గీయులు ప్రతాప్ రెడ్డిపై, వైఎస్ఆర్ సీపీ శ్రేణులపై దాడులు చేస్తే, ప్రతాప్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ శ్రేణులపై కేసు పెట్టడం ఏమిటని? ఆయన నిలదీశారు. కేవలం తమ ప్రాణాలను కాపాడుకునేందుకే వైఎస్ఆర్ సీపీ శ్రేణులు ప్రయత్నించాయని ఆ ఘటనకు సంబంధించిన వీడియోలో స్పష్టమైందన్నారు. టి.డి.పి దాడుల్లో ఎస్.ఐ.కి గాయాలయ్యాయంటే టి.డి.పి రౌడీ మూకలు ఎంతకు తెగించారో ప్రజలు, పోలీసు ఉన్నతాధికారులు అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్.పి. దీనిపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని ఆయన అభ్యర్థించారు.కేవలం అధికార మదంతో... అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతాప్ రెడ్డిని అడ్డుతొలగించుకునేందుకు, వైఎస్ఆర్ సీపీ శ్రేణుల్ని భయభ్రాంతులను చేసేందుకు అకారణంగా దాడులు చేసిన టి.డి.పి శ్రేణులు ప్రజల్లో తన ఉనికిని కోల్పోక తప్పదని రెడ్యం తీవ్రంగా హెచ్చరించారు.

## నది ప్రాంతాన్ని కలుషితం చేస్తే కఠిన చర్యలు

### ఇఓ నాగభూషణం రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** నది ప్రాంతాన్ని కలుషితం చేస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి హెచ్చరించారు. శనివారం డంపింగ్ యార్డులో వేయాల్సిన చెత్తను పాపాగ్ని నదిలో వేస్తున్న విషయం ఆయన దృష్టికి వచ్చింది. దీంతో ఆయన స్పందిస్తూ మాట్లాడారు. పంచాయతీ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయరాదని విజ్ఞప్తి చేశారు. అలాగే పంచాయతీ సిబ్బంది కూడా తమకు సూచించిన డంపింగ్ యార్డులో మాత్రమే చెత్తను వేయాలని ఆదేశించారు. వేంపల్లె గ్రామ పంచాయతీ అభివృద్ధికి ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. క్లీన్, గ్రీన్ పంచాయతీకీ దోహద పడలన్నారు.

## భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన

### ఏవో రమణ కుమార్

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: భవిష్యత్తు కోసం విద్యార్థులు భూసార పరీక్షలపై అవగాహన పొంది తద్వారా కుటుంబ పెద్దలకు సూచనలు ఇవ్వాలని వ్యవసాయ అధికారి రమణ కుమార్ సూచించారు. శనివారం మోడల్ స్కూల్ లో విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోసార పరీక్షల నిర్వహణపై రాయచోటి భూసార పరీక్షల వ్యవసాయాధికారిణి సుధారాణి విద్యార్థులకు భూసార పరీక్షలు నిర్వహణ, మట్టి నమూనా సేకరించే పద్ధతి పై అవగాహన కల్పించారు .రసాయన ఎరువుల వాడకం ద్వారా భూసారం తగ్గి భూమి భూసారం కోల్పోతుందన్నారు. మట్టి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకొని సేంద్రియ ఎరువులతో భూసారం పెంచుకొని అధిక దిగుబడులతోపాటు భూసారం కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, బయాలజీ టీచర్స్ అజాజ్ అహ్మద్, సాదిక్ అలీ ఖాన్, వైష్ణవి, రైతు సేవ కేంద్రం సిబ్బంది పి సురేష్, రెడ్డి శేఖర్, సుధాకర్ మరియు ఐసిఓపి సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఆదర్శప్రాయురాలు.. సావిత్రిబాయి పూలే



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త,కవయిత్రి సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శ ప్రాయురాలని బహుజన సంక్షేమ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇరగదిండ్ల బాల వీరప్ప అన్నారు. విప్లవాత్మక వైతాళికురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతిని నగరంలోని బిఎస్ఎస్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు ఫూలేతో కలిసి మహిళలు,అణగారిన వర్గాల కోసం.. విద్య, సమానత్వం కోసం పోరాడారని తెలిపారు.1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించారని చెప్పారు.కుల వ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడారని,స్త్రీల హక్కుల కోసం కృషి చేశారని వివరించారు.ప్లేగుతో బాధపడుతున్న వారికి సేవ చేస్తూ చివరికి అదే వ్యాధితో ఆమె మరణించారన్నారు.భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా వారు నిలిచారని కొనియాడారు.భారత్ లో నేటి మహిళా విద్య.. సావిత్రిబాయి కృషి ఫలితమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి పెనుగొండ పుల్లయ్య,ఏ.ఐ.వై.హెచ్.పి.ఎస్ నాయకులు టి.వెంకటేశ్వర్లు పాల్గన్నారు.

## ఆధార్ స్పెషల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి



పులివెందుల, మేజర్‌న్యూస్ : భారతదేశంలో ఆధార్ ఒక విశిష్ట గుర్తింపు కార్డుగా ఉన్నందువల్ల ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందాలంటే తప్పనిసరిగా ఆధార్ కార్డు కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు. ఆధార్ కార్డు కోసం ప్రత్యేకంగా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆధార్ ప్రత్యేక క్యాంపులు ఐదు ఒకటి 2026 నుండి 9 1 2026 వరకు పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నిర్దేశించిన విద్యా సంస్థల నందు ఆధార్ కార్డులు తీయడం జరుగుతుందన్నారు. ఐదవ తేదీ ఆరవ తేదీలలో శివాలయం వీధి సమీపంలో ఉన్న స్వామి వివేకానంద పాఠశాల నందు ఏడవ తేదీ నుండి 9వ తేదీ వరకు వెంకటప్ప ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఆధార్ నమోదు కేంద్రంలో నిర్వహిస్తారు అందువల్ల ఎవరైనా ఆధార్ కార్డు నమోదు చేయించుకోవలసిన వారు ఈ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారుద.

## తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలి

### జీఓ 85ని వెంటనే రద్దు చేయాలి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** ప్రాథమిక విద్యలో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా. ఎన్. తులసి రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గత వైకాపా ప్రభుత్వం తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ జారీ చేసిన జీఓ 85 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉన్నత విద్య ప్రవేశాల్లో, ఉద్యోగాల్లో తెలుగు మాధ్యమంలో చదివిన వారికి రెండు శాతం అదనపు మార్కులు కలపాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించడం హర్షణీయమని, అయితే ఆ ఒక్క చర్య సరిపోదన్నారు.

# రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా కడప



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా కడప ప్రస్తుతం జిల్లాల పునర్విభజన తర్వాత ఆవిర్భవించిందని ప్రొద్దుటూరు నియోజకవర్గ సిబియన్ ఆర్మీ కో-ఆర్డినేటర్ సిజె.వెంకటసుబ్బయ్య తెలిపారు. శనివారం సిబియన్ ఆర్మీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి 2026 నూతన ఆంగ్ల సంవత్సరములు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలు ఎన్నో ఉద్యమాలు చేసినా వైఎస్.జగన్ పట్టించు కోకుండా తన వైసిపి ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా విభజించిన జిల్లాల పునర్విభజనను సరిదిద్దుతూ 40 మండలాలు, 8 నియోజకవర్గాలు, 5 రెవెన్యూ డివిజన్లు, 1 కార్పొరేషన్ లతో కడపజిల్లా ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చివేసి రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా మన కడప జిల్లాను అవతరింపజేశారని వివరించారు. అదే విధంగా పింఛన్లు పెంచి పంపిణీ చేస్తూ, మహిళామణులకు దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థుల కోసం ఇంట్లో ఎంతమంది వుంటే అంతమంది చదువుకునే పిల్లలకు తల్లి కి వందనం, రైతన్నల కోసం అన్నదాత సుఖీభవ, యువగళం కింద మెగా డియస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ మరియు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు, హంద్రీ-నీవా కాలువల విస్తరణ ద్వారా రాయలసీమకు సాగునీరు, పల్లెపండుగ ద్వారా గ్రామాల అభివృద్ధి, పురోహితులకు, పాస్టర్లకు, ఇమామ్ లకు, మౌజన్లకు, జూనియర్ లాయర్లకు గౌరవ వేతనాలు, ఆటోడ్రైవర్ల సేవలో పథకం, చేనేత కార్మికుల మగ్గాలకు ఉచితంగా విద్యుత్, విదేశీ పెట్టుబడులను ఆకర్షించి రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వ సహాయంతో యిలా అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తూ కూటమి ప్రభుత్వంతో దూసుకుపోతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సిబియన్ ఆర్మీ ప్రధానకార్యదర్శి గోమేధికమ్ సుదర్శన్, ఆంధ్రప్రదేశ్ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.గుర్రప్ప యాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కూనపురి రాము నాయుడు, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ మైనారిటీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, సిబియన్‌ఆర్మీ కార్యవర్గసభ్యులు డాక్టర్ మచ్చా నాగభూషణం, తాటి సుధాకర్ యాదవ్, గంగుల కృష్ణచైతన్యరెడ్డి, సీనియర్ నందమూరి అభిమానులు మహమ్మద్ రఫీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుడిపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి సరస్వతి




కమలాపురం,మేజర్‌న్యూస్ మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామం నందు పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి. రైతులకు మంచి వ్యవసాయ పద్ధతులను మరియు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని సాధించుటకు చేపట్టవలసిన చర్యలను ఈ కార్యక్రమంలో రైతులకు వివరించడం జరిగింది. ఎంపిక చేసిన రైతుల పొలాలను సందర్శించి, శనగ పంటలు తీసుకోవలసిన జాగ్రత్తలను పాటించవలసిన మంచి వ్యవసాయ పద్ధతులను వివరించినారు. వాతావరణ పరిస్థితుల లో మార్పుల కారణంగా ఎండు తెగులు లేదా వేరు కుళ్ళు తెగులు గమనించినట్లయితే హెక్స కెనజోల్ 2ఎశ్రీ ఒక లీటర్ నీటికి మరియు13.0.45 10 స్త్రతీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. లద్దె పురుగు లేదా శనగపచ్చ పురుగు గమనించినట్లయితే ఇమమేక్టిన్ బెంజోఎటే 80స్త్రతీలేదా స్పోనిసాడ్ 60ఎశ్రీ లేదా క్లోంథనిలిప్రోల్ 60 ఎశ్రీ ఒక ఎకరా పొలానికి పిచికారి చేయాలని తెలిపారు. అయితే ఎకనామిక్ థ్రెష్ హోల్డ్ లెవెల్ అధికంగా ఉన్నప్పుడు మాత్రమే పురుగు మందులను పిచికారీ చేయాలని తెలిపారు. ఒక ఎకరా పొలంలో నాలుగు నుంచి 8 వరకు లింగాకర్షక బుట్టలను అమర్చినట్లయితే పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు నిహారిక జమాలమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.

## భారత దేశప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని సాత్రిబాయి పూలే ..!



బద్వేల్ మేజర్ న్యూస్ : భారత దేశప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని సాత్రిబాయి ఫూలే జయంతి వేడుకలనుబద్వేలు పట్టణం లోని మహాత్మ జ్యోతిరావు ఫూలే విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. స్త్రీ విద్యాదాత ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయి ఫూలే 195 వ జయంతి వేడుక కార్యక్రమం ఫూలే ఉత్సవ కమిటి ఆధ్వర్యాన ప్రజాసంఘాలు హాజరై సావిత్రిభాయి విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా జోహారులర్పించారు.ఈ సందర్భంగా మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ సావిత్రిభాయి ఫూలే మహారాష్ట్ర లోనిసతార జిల్లా ఖండాలా ప్రాంతంలో గలనయాగావ్ లో జనవరి 3,1831లో జన్మించి తన భర్త ఫూలే తో కలిసి సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొంటూ స్త్రీ విద్య ద్వారానే కుటుంబము,దేశం అభివృద్ధి చెందగలదని 1848 లోఫూణేలో తనభర్త ఏర్పాటుచేసిన బాలకల పాఠశాలో ఫూలే వద్ద విద్య నేర్చుకొని ఉపాధ్యాయిని గా పనిచేసి దేశంలోనే ప్రప్రథమ ఉపాధ్యాయునిగా పేరుగాంచారని కొనియాడుతూ, మహనీయులను ఆదర్శంగా తీసుకొని నా మరణానంతరం భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు డొనేట్ చేస్తానన్నారు.యోగివేమన యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ సావిత్రిభాయి ప్రయత్నం వల్లే నేడు స్త్రీలు ఉన్నత విద్య,ఉన్నత పదవులు పొందారు,ఆమెను ఆదర్శంగా తీసుకొని స్త్రీలు సమాజసేవ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ద్వార ఉత్తమ సేవా కార్యకర్త ప్రశంసా పత్రము పొందిన బద్వేలు శివకుమార్ కు దుశ్శాలువా,రతన్ టాటా మెమెంటోతో సన్మానించడమైనది.చివరగా ఫూలే,సావిత్రిబాయి ఫూలేల జీవితచరిత్ర పుస్తకాలు పంపిణీ చేయడమైనది.ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి సొసైటీ ఉపాధ్యక్షులు కె.వి సుబ్బారావు, కోశాధికారి పాలేటి శ్రీనివాసులు రెడ్డి,బద్దెన కళాపీఠం అధ్యక్షులు సాంబశివారెడ్డి, మత్స్యకార సొసైటి అధ్యక్షులు బోలా నారాయణ, డా.బోలా శ్రీధరణి,సీనియర్ దళిత నాయకులు ఒ.యస్.వి ప్రసాద్,కేశవయ్య యం.పిచ్చయ్య,యు.మునెయ్యసి.పి.ఐ నాయకులు పడిగె వెంకటరమణ,ఆవాజ్ కమిటి పట్టణ అధ్యక్షులు యస్.ఎ సత్తార్,నాగూర్ బాష,రిటైర్ అసిస్టెంట్ సోషియల్ వెల్ఫేర్ అధికారి ఆనందరావు,బి.సి నాయకులు కొట్టాలపల్లె చెన్నయ్య బొజ్జా బాల గురన్న,హుసేనయ్య వెంకట సుబ్బయ్య,చెప్పలి యల్లయ్య,వల్లంపాటి వెంకటసుబ్బయ్య,నాయీబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సి.కుమార్,కార్యవర్గ సభ్యులు తదితరులు హాజరైనారు.